Visit us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

శుక్రవారం FRISDAY || 15.05.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 241 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




## ఇరాన్ విదేశాంగ మంత్రితో ప్రధాని మోడీ భేటీ



న్యూఢిల్లీ, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశాల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, ప్రధాని నరేంద్ర మోడీ సమావేశం అయ్యారు. రెండు రోజుల బ్రిక్స్ విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు ఢిల్లీలో గురువారం ఆరంభమైంది. ఈ నేపథ్యంలో పలువురు విదేశాంగ మంత్రులను ప్రధాని మోడీ మర్యాదపూర్వకంగా పలకరించారు. ఇరాన్ అమెరికా యుద్ధం తరువాత అరాగ్చితో ప్రధాని మోడీ సమావేశం కావడం ఇదే తొలిసారి అయింది ఇరువురు విషయాలపై మాట్లాడుకున్నదీ వెల్లడికాలేదు. అయితే హర్మ్యూజ్ జలసంధి విషయంలో ప్రతిష్టంభన ఇరవురు మధ్య ప్రధానంగా ప్రస్తావనకు వచ్చిందని వెల్లడైంది. ఇప్పటికీ గల్ఫ్ యుద్ధం కొనసాగడం. ఇరాన్ అమెరికా మధ్య పూర్తి స్థాయి శాంతి ఒప్పందం కుదరని స్థితిలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇరాన్ విదేశాంగ మంత్రి ఆ తరువాత రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో ప్రదాని మోడీ విడిగా మాట్లాడారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రులతో కలిసి ప్రధాని మోడీ గ్రూప్ ఫోటోకు దిగారు. ప్రస్తుత అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో భారతదేశం బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యం ఇస్తోంది. . చైనా రష్యా, ఇండియా బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇతియోపియా, ఇరాన్, ఈజిప్టు, సౌదీ అరేబియా వంటి 11 దేశాల ఈ బృందం అమెరికా పోటీ వేదికగా నిర్ణయాలు తీసుకోగలదనే పేరుంది. ఈ సదస్సులో ఇరాన్ విదేశాంగ మంత్రి అమెరికా వైఖరిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## నీట్ పరీక్ష రద్దుపై
# రేవంత్ రెడ్డి స్పందన

- పేపర్ లీక్ తో నీట్ పరీక్ష రద్దు
- పారదర్శకమైన విచారణ జరపాలన్న రేవంత్
- పోటీ పరీక్షలు విద్యార్థుల జీవితాలను నాశనం చేయకూడదని వ్యాఖ్య



హైదరాబాద్, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): నీట్ యూజీ 2026 పరీక్ష రద్దు, పేపర్ లీక్ అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై కేంద్రం పారదర్శకమైన విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు నిర్ణయంతో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఇలాంటి ఘటనలు పరీక్షల వ్యవస్థపై ఉన్న విశ్వసనీయతను దెబ్బతీస్తాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేపర్ లీక్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలని, విద్యార్థులు మళ్లీ ఇబ్బంది పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. పోటీ పరీక్షలు అనేవి విద్యార్థుల ప్రతిభకు వేదిక కావాలి తప్ప, వారి జీవితాలను నాశనం చేసే సాధనాలుగా మారకూడదని ఆయన హితవు పలికారు. ఇదే సమయంలో ఆయన రాజకీయంగా కూడా విమర్శలు గుప్పించారు. పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, పేపర్ లీక్ ఘటనల విషయంలో గత ప్రభుత్వ తీరు, ఇప్పుడు కేంద్రంలోని బీజేపీ వైఖరి ఒకేలా ఉందంటూ రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం



### ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

- ఎన్డీఆర్ఎఫ్‌కు దక్కిన ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారం
- ఘజియాబాద్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- 20 ఏళ్లలో 140 కోట్ల మంది ప్రజల నమ్మకాన్ని ఎన్డీఆర్ఎఫ్ గెలుచుకుందని ప్రశంస
- ఆపత్కాలంలో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని చూస్తే ప్రజలకు ధైర్యం వస్తుందని వ్యాఖ్య

న్యూఢిల్లీ, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) తన 20 ఏళ్ల సేవలకు గానూ అత్యున్నత గౌరవాన్ని అందుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఎన్డీఆర్ఎఫ్ ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారాన్ని స్వీకరించింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన రెండు దశాబ్దాలుగా నిస్వార్థ సేవతో ఎన్డీఆర్ఎఫ్ దేశ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొందని కొనియాడారు. ఈ వేడుకలో భాగంగా అమిత్ షా.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను సమీక్షించారు. దేశవ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన, సహాయక చర్యలు, మానవతా సేవలో ఆ దళం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. "ప్రెసిడెంట్స్ కలర్ పురస్కారం అందుకోవడం ఏ దళానికైనా గర్వకారణం. ఎన్డీఆర్ఎఫ్ తన 20 ఏళ్ల సేవ, ధైర్యం, పరాక్రమం, అంకితభావంతో ఈ గౌరవానికి సంపూర్ణంగా అర్హత సాధించింది. ఈ 20 ఏళ్ల ప్రస్థానం కేవలం విజయాలు, గుర్తింపులకు మాత్రమే పరిమితం కాలేదు. మీ కర్తవ్య దీక్షతో ఈ పురస్కారానికి మీరు న్యాయం చేశారు" అని అమిత్ షా అన్నారు. "ఎక్కడ విపత్తు జరిగినా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తమ యూనిఫాంలో అక్కడికి చేరుకోగానే, ప్రజలు ఊపిరి పీల్చుకుంటారు. తమను రక్షిస్తారనే నమ్మకం వారిలో కలుగుతుంది. కేవలం 20 ఏళ్లలోనే ఈ దళం 140 కోట్ల మంది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది" అని షా ప్రశంసించారు. ఎన్డీఆర్ఎఫ్ కేవలం మనుషుల ప్రాణాలనే కాకుండా, జంతువులను కూడా రక్షిస్తోందని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. విపత్తుల నిర్వహణపై హోం మంత్రిత్వ శాఖ విస్తృతంగా పనిచేస్తోందని, వడగాల్పులు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 నుంచి విపత్తు నష్టాలను తగ్గించడమే కాకుండా సన్నద్ధత, ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి జరుగుతోందన్నారు. "విపత్తుల్లో మరణాల సంఖ్యను సున్నాకు చేర్చే లక్ష్యం దిశగా మనం ఇప్పుడు అడుగులు వేయగల స్థితిలో ఉన్నాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏదైనా సైనిక లేదా పారామిలటరీ దళం అందించిన అసాధారణ సేవ, అంకితభావానికి గుర్తింపుగా 'నిషాన్' అని పిలిచే ఈ 'ప్రెసిడెంట్స్ కలర్' అవార్డును ప్రదానం చేస్తారు. ఈ చిహ్నాన్ని అధికారులు తమ యూనిఫాం ఎడమ చేతి స్లీవ్‌పై ధరిస్తారు. భవిష్యత్తులోనూ ఎన్డీఆర్ఎఫ్ మరింత శక్తితో దేశ ప్రజలను అన్ని రకాల విపత్తుల నుంచి రక్షిస్తుందన్న నమ్మకాన్ని అమిత్ షా వ్యక్తం చేశారు.

## భద్రాద్రిని దర్శించుకున్న తుమ్మల

### ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చొరవ





భద్రాద్రి కొత్తగూడెం, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దర్శించుకున్నారు. గురువారం ఉదయం ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ప్రత్యేక స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా తొలిసారి ఎన్టీఆర్ క్యాబినెట్‌లో ప్రమాణ స్వీకారం చేసి నేటికి నలభై ఏళ్ళు పూర్తి అయ్యాయి. 1986 మే 14 తేదీన తుమ్మల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. దర్శనానంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీరాముడు అంటే భద్రాచలం అనేలా భక్త రామదాసు రామాలయం పునఃనిర్మాణం చేశారన్నారు. పూజ్యులు ఎన్టీఆర్ పాలనలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చేసే భాగ్యం దక్కిందని తెలిపారు. రూ.351 కోట్లతో రామాలయం పునరాభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారన్నారు. నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో భద్రాద్రి రాముని ఆశీస్సులు ఎప్పుడూ ఉన్నాయన్నారు. భద్రాచలం ప్రాంతం నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభిం చినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సోషల్ మీడియాలో విజయ్ రికార్డ్



చెన్నై, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): రాజకీయంగా ఎలా ఉన్నా సరే.. తమిళనాడు విజయ్ కి సోషల్ మీడియాలో మాత్రం విపరీతమైన ముఖ్యమంత్రి పాపులారిటీ ఉంటుంది.అతనికి బలమైన అభిమానులు ఉన్నారు.అతడు రాజకీయాలకు రాకముందే ఒక అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశాడు.దానిద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించారు.ఆ తర్వాత ఆ అభిమాన సంఘం పేరుతో విజయ్ తండ్రి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తే ఒప్పుకోలేదు. చివరికి తన తండ్రి మీదనే విజయ్ పోలీస్ కేసు పెట్టాడు. ఆ తర్వాత కొద్ది రోజులపాటు విజయ్, ఆయన తండ్రి మాట్లాడుకోలేదు. ఆ సమయంలో విజయ్ తల్లి మధ్యవర్తి పాత్ర పోషించారుతమిళనాడు ముఖ్యమంత్రిగా స్వీకారం చేసిన తర్వాత విజయ్ గురించి స్థానిక మీడియా మాత్రమే కాదు నేషనల్ మీడియా కూడా విపరీతంగా ప్రయత్నిస్తోంది. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి సంబంధించిన లైవ్ ను దేశంలో ఉన్న అన్ని జాతీయ మీడియా సంస్థలు టెలికాస్ట్ చేశాయి. ఆ టెలికాస్ట్ సోషల్ మీడియాలో సరికొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. విపరీతమైన వ్యూస్ లభించడంతో విజయ్ నేషనల్ సెలబ్రిటీ అయిపోయాడు. రాజకీయాలలో ఎటువంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయబడలేదు. ఇటీవల విజయ్ ప్రమాణ స్వీకారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ. ఆ సమయంలో వారిద్దరు ఒకరిని ఒకరు బ్రదర్ అంటూ సంభోదించారు.విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆయనకు సంబంధించిన డైలీ అప్‌డేట్‌లు తెలుసుకోవడానికి అభిమానులు విపరీతమైన ఆసక్తిని చూపిస్తున్నారు. ఈ చెల్లింపు తమిళనాడు సీఎంఓ పేజీకి గతంలో 4.4 లక్షల మంది ఫాలోవర్లు మాత్రమే ఉండేవారు. సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 48 గంటల్లోనే ఆ పేజీ రికార్డు స్థాయిలో ఫాలోవర్లు పెరిగాయి. ఇప్పుడు ఆ సంఖ్య అంతకుమించి అనే స్థాయికి చేరుకుంది. దాదాపు పది లక్షల మంది కొత్త యూజర్లు యాడ్ అయ్యారు.ఎక్స్ పేజీకి మిలియన్ యూజర్లు యాడ్ అయ్యారు. దీనితో ఆ సంఖ్య రెండు మిలియన్లను దాటేసింది.విజయ్ కి ఉన్న అపారమైన అభిమాన గణానికి ఇది ఒక నిదర్శనం అని రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు. తమిళ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉన్నాయి.ప్రతి సందర్భంలోనూ తమిళనాడు ముఖ్యమంత్రి అనే అహాన్ని విజయ్ చూపించలేదు. ప్రభుత్వం ఎలా పనిచేస్తుంది.. ఎలా పని చేస్తుందనే విషయాలపై స్పష్టత ఇచ్చారు. విజయ్ తమిళనాడు రాజకీయాలలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రజలకు సంకేతాలు ఇచ్చారు

## జులై 31న విచారణకు రండి



హైదరాబాద్, మే, 14 (సూర్యసేన ప్రతినిధి): ఫార్ములా ఈ కారు రేసు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కే సులో జూలై 31న విచారణకు హాజరు కావాలంటూ మాజీ మంత్రి కెటిఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అ ర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు గురువారం ఏసిబి కోర్టు సమన్లు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో పలువురిని ప్రశ్నించి వాంగ్మూలం నమోదు చేసిన ఏసిబి అ ధికారులు కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసు ను విచారణకు స్వీకరించిన ఏసిబి కోర్టు ఛార్జ్‌షీట్‌ను పరిగణలోకి తీసుకుని నిందితులుగా ఉన్న మాజీ మం త్రి కెటిఆర్, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డికి సమన్లు జారీ చేసింది. కేసులో ఏ1 గా కెటిఆర్, ఏ2 గా అర్వింద్ కుమార్, ఏ3గా బిఎల్ఎన్ రెడ్డి, ఏ4గా కన్సల్టెంట్ మల్లేశ్వరరావు, ఏ5గా ఎఫ్ఈఓ సం స్థను ఏసిబి చేర్చింది. కాగా, గత ప్రభుత్వం హయాం లో హైదరాబాద్‌లో 2023 ఫిబ్రవరి 11న జరిగిన ఫార్ములా –ఈ కార్ రేస్ నిర్వహణ కోసం ప్రభుత్వ అనుమతి, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ క్లియరెన్స్ లేకుండానే హెచ్ఎండిఏ నుంచి ఎఫ్ఈఓ(ఫార్ములా ఈ ఆపరేషన్స్) సంస్థకు రూ.55 కోట్లు చెల్లించారన్న ప్రధాన ఆరోపణతో ఏసిబి కేసు నమోదు చేసింది. హెచ్ఎండిఏ ఖాతా నుంచి సుమారు రూ.55 కోట్లను ఎఫ్ఈఓ సంస్థకు బదిలీ చేసినట్లు ఏసిబి ద ర్యాప్తులో గుర్తించింది. మొదటి సీజ న్ తర్వాత రెండో సీజన్ నిర్వహణ కు ఎఫ్ఈఓ(ఫార్ములా– ఈ ఆపరేషన్స్)తో ఒప్పందం చేసుకునేందుకు కెబినెట్ ఆమోదం లేదని, అయినా రూ.110 కోట్లకు అంగీకారం తెలిపారని ఏసిబి పేర్కొంది. రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండా ఎనిమిది మిలియన్ పౌండ్లు విదేశాలకు బదిలీ చేశారన్న ఆరోపణ కూడా ఉండడంతో, దీనిపై ఇడి కూడా విచారణ జరుపుతోంది.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండో సీజన్ రద్దు చేయడంతో ఎఫ్ఈఓ ఆర్బిట్రేషన్‌కు వెళ్లింది. దీంతో 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం మారిన తర్వాత ఫార్ములా ఈ కార్ రేస్‌పై ఏసిబి ప్రాథమిక విచారణ ప్రారంభించింది. జనవరి 2024లో కేసు నమోదు చేసి, ఇప్పటికే పలువురు అధికారులను విచారించింది. నిర్ణయాధికార ప్రక్రియలో కీలక పాత్ర పోషించారన్న కారణంతో తాజాగా కెటిఆర్, అరవింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు ఏసిబి కోర్టు సమన్లు జారీ చేసింది. అప్పటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శిగా హెచ్ఎండిఏ నుంచి నిధుల విడుదలకు అర్వింద్ కుమార్ ఆమోదం తెలిపారని ప్రధాన ఆరోపణ ఉండగా,హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్‌గా రేస్ ట్రాక్ నిర్మాణం, చెల్లింపుల ప్రక్రియలో బిఎల్ఎన్ రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఏసిబి భావిస్తోంది. కాగా, జూలై 31న ముగ్గురి వాంగ్మూలం నమోదు తరువాత ఏసిబి చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో పాటు ఈ కేసులో ఇడి కూడా సమాంతరంగా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి



– రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలి.

**నల్గొండ, మే 14 (సూర్య సేన) :** ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కోరారు. గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదీత్య భవన్లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షలో ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా 67% దాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు. ఈ రబీలో దాన్యం ఎక్కువగా పండిన దృష్ట్యా అంతే కాక ధాన్యం ఒకేసారి మార్కెట్ కు రావడం వల్ల లారీలు, హమాలీ తదితర సమస్యలు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. అంతేకాక యాసంగి సీజన్లో గాలి దుమారం ఎక్కువగా ఉంటుందని, దానివల్ల రైతులు ఇబ్బంది పడేందుకు అవకాశం ఉందని అన్నారు. గత సీజన్లో కొన్న దాన్యం గోదాములలో ఉండటం వల్ల ప్రస్తుత ధాన్యాన్ని నిలువ ఉంచుకునేందుకు స్థల భావం వల్ల మిల్లర్లకు ఇబ్బందిగా ఉందని, అయినప్పటికీ ఎన్ని ఇబ్బందులు వచ్చినా మిల్లర్లు కూడా రైతులను కాపాడాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తిగా ప్రభుత్వానికి సహకరించాలని, మిల్లుల వద్ద ధాన్యాన్ని దించుకోవడం వేగవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మిల్లింగ్ చార్జీలను విడుదల చేసిందని, అంతేకాక మిల్లర్ల సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ ధాన్యం కొనుగోలను వేగవంతం చేసే ఉద్దేశంతో ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను వెచ్చించి యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని చెప్పారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో తెలంగాణలో అత్యధిక వరి ధాన్యం పండించడం రికార్డు అని తెలిపారు .దేశంలో తెలంగాణ వరి ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. 65 లక్షల ఎకరాలలో వరి విస్తీర్ణం ఉండగా, 140 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం యాసంగిలో దిగుబడి వచ్చినట్లు తెలిపారు. దాన్యం సేకరణలో రాష్ట్ర వ్యాప్తంగా 1800 మిల్లులు పాల్గొంటున్నాయని ,8575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 32 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేసి 4800 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, రాష్ట్రంలో 11500 వాహనాలు ధాన్యం కొనుగోలుకు వినియోగిస్తున్నామని చెప్పారు. ధాన్యం సేకరణను వేగవంతం చేయాలని లారీలు హమాలీల సమస్యను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఉన్న అన్ని రకాల లారీలు, డీసీఎంలు వాహనాలను ఇతర పనులకు వినియోగించకుండా కేవలం ధాన్యానికి వినియోగించి పది రోజుల్లో ధాన్యం ప్రక్రియ మొత్తం పూర్తిచేసేలా చూడాలన్నారు. అలాగే హమాలీల సమస్యను కూడా అధిగమించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, స్థానికంగా కూలీలు దొరికినట్లయితే వారిని కూడా హమాలీలుగా వినియోగించుకోవాలని చెప్పారు. తెలంగాణలో రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని, అందువల్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. తడిచిన ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. ట్రాన్స్పోర్ట్ లారీలు ఎవరైనా ధాన్యం అన్లోడింగ్ ,షిఫ్టింగ్ విషయంలో ఇబ్బంది పెడితే బ్లాక్ లిస్ట్ లో ఉంచాలన్నారు. అన్ని రకాల లారీలు, వాహనాలను 10 రోజులు ధాన్యం రవాణాకు వినియోగిస్తే త్వరగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు పంపించవచ్చని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖ మంత్రి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఒక సమయాన్ని నిర్దేశించుకుని ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో సంబంధిత శాఖల అధికారులందరూ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని, ట్రాన్స్పోర్టు వాహనాల సమస్యను పరిష్కరించేందుకు లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ నుండి సహకారం తీసుకోవాలని, ఈ రబీలో పెద్ద ఎత్తున ధాన్యం పండినందున అధికంగా ఇబ్బందులు ఉన్న దృష్ట్యా కొనుగోలులో జాప్యం జరిగినట్లు తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొంటున్నదని తెలిపారు. ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తూ ఇటు రైతులకు, అటు ప్రజలకు ఉపయోగపడుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి దాన్యం సేకరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ధాన్యం సేకరణ త్వర త్వరగా పూర్తి అయ్యేందుకు ప్రతి మిల్లుకు ఒక అధికారిని కేటాయించాలని, ఈ నెల 25 లోగా ధాన్యం సేకరణ అన్ని కొనుగోలు కేంద్రాలలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నం పెట్టే రైతన్నకు అదనంగా రెండు గంటలైనా పనిచేయాలని అధికారులతో కోరారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ లు ఆయా జిల్లాల వారీగా ధాన్యం సేకరణ వివరాలను సమావేశానికి తెలియజేశారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ,ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, కోటిరెడ్డి, శంకర్ నాయక్,డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి ,నల్గొండ నగర కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, రైతు కమిషన్ సభ్యులు,మూడు జిల్లాల ఎస్ పి లు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు ,మున్సిపల్ చైర్మన్లు, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.



# ధాన్యం సేకరణలో ట్రాన్స్పోర్ట్ లారీ కాంట్రాక్టర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు...

– రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి

నల్గొండ, మే 14 (సూర్య సేన ): ధాన్యం సేకరణలో ట్రాన్స్పోర్ట్ లారీ కాంట్రాక్టర్లు ఇబ్బంది పెడితే సహించేది లేదని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి హెచ్చరించారు. లారీల సమస్యను అధిగమించేందుకు జిల్లా కలెక్టర్లు అన్ని రకాల వాహనాలను ధాన్యం సేకరణకు మళ్ళించాలన్నారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు స్థానిక కూలీలను ఏర్పాటు చేయాలని చెప్పారు. గురువారం ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ సమీక్షకు హాజరైన ఆయన జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల తో కలిసి ఉమ్మడి నల్గొండ జిల్లా శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో ధాన్యం సేకరణ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రబీ ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని, పది రోజులపాటు అన్ని రకాల లారీలు, వాహనాలను ధాన్యం సేకరణకు వినియోగించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. హమాలి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ అత్యవసర సేవలు అందించే శాఖలు తప్ప తక్కిన శాఖల అధికారులందరినీ కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద నియమించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, ఎక్కువ లారీలు అవసరమైన సెంటర్లను గుర్తించి అక్కడికి ఎక్కువ లారీలు పంపించి త్వరితగతిన ధాన్యాన్ని తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం లారీలను వినియోగించాల్సిన అవసరం ఉందని, అలాగే ధాన్యం లారీలను ట్యాగించేయాలని సూచించారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం త్వరితగతిన లిఫ్ట్ చేసి మిల్లులకు పంపించేందుకు ట్రాన్స్పోర్ట్ లారీల సమస్య లేకుండా చూడాలన్నారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని, మిల్లర్లు గ్రేడు తగ్గించి ధాన్యం కొనకుండా చూడాలని కోరారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ లారీల సమస్య లేకుండా, హమాలీల సమస్య లేకుండా చూడాలని ,ఐకెపి కేంద్రాల లో పని చేసే హమాలీలనే మిల్లుల్లో కూడా ఉపయోగిస్తే బాగుంటుందని సూచించారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో లారీల సమస్య, హమాలీల సమస్య లేకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు చెప్పారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఎకరాకు వచ్చే ధాన్యం దిగడులు పెరిగినందున ఆన్లైన్లో రైతులు 100 బ్యాగుల వరకు బుక్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలన్నారు. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం లో దాన్యం కోతలు ఆలస్యంగా వస్తాయని ,అయితే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వచ్చిన ధాన్యాన్ని తమ నియోజకవర్గంలో ఉన్న అన్ని మిల్లుల లో ఉంచినందున పూర్తిస్థాయిలో ధాన్యంతో నిండి ఉన్నాయని, అందువల్ల తమ ప్రాంతంలో వచ్చే ధాన్యాన్ని ఉంచేందుకు మిల్లులలో స్థలం అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలును వేగంతం చేయాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్



సమస్యను పరిష్కరించాలని, ధాన్యం వేగవంతం చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులను వినియోగించుకుంటే బాగుంటుందని, దాన్యం సేకరణకు ఇతర లారీలను సైతం వినియోగించాలని సూచించారు. అంతకుముందు మంత్రులు నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని బాలాజీ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు ,భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లు ధ రైస్ మిల్లు ఓనర్ తో, అలాగే హమాలీలతో ముఖాముఖి మాట్లాడారు. ఎక్కడినుండి వచ్చారని? అడగగా బీహార్ నుండి వచ్చామని చెప్పారు. జిల్లాలో ధాన్యం ఎక్కువగా వస్తున్నందున ఇంకా బాగా కష్టపడి పని చేసి సహకరించాలని హమాలీలతో కోరారు. ప్రతిరోజు తాము 10 నుండి 15 లారీలు ఆన్ రోడ్ చేస్తున్నామని బీహార్ నుండి వచ్చిన మిల్లర్లు మంత్రులకు వివరించగా, సాధ్యమైనంత ఎక్కువగా అన్లోడ్ చేసుకుని ప్రభుత్వానికి సహకరించాలని, హమాలీలకు సంబంధించి ఏమైనా సమస్య ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లులన్నీ వారి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు అన్లోడ్ చేసుకుంటే సమస్యలు రావని, అదేవిధంగా కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని వేగంగా పంపించేందుకు అవకాశం ఉంటుందని, ఈ విషయంపై రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు ఆలోచించి దాన్యం కొనుగోలను వేగవంతం చేయాల్సిందిగా కోరారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి షెడ్యూల్డ్ తెగల సంక్షేమ శాఖ మంత్రి నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి ఆడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,మూడు జిల్లాల ఎస్పీలు, పౌర సరఫరాలు, తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# సమాజ హితులు ఆర్యవైశ్యులు...





– మానవసేవే మాధవసేవ ఆర్యవైశ్యుల సిద్ధాంతం.....

**సూర్యాపేట టౌన్, మే 14 (సూర్య సేన) :** సమాజం మేలు కోరుకునే హితులు ఆర్యవైశ్యులని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, సుప్రీంకోర్టు అడ్వకేట్, రిటైర్డ్ జడ్జి, శ్రీ వాసవి సేవా సమితి జాతీయ లీగల్ అడ్వైజర్ నేరెళ్ల మాలి యాద్రి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 36 వ వార్డులో శ్రీ వాసవి సేవా సమితి నూతన జిల్లా కార్యాలయాన్ని శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మానవసేవే మాధవసేవ అనే సిద్ధాంతాన్ని నమ్మి ఆచరణలో చూపిస్తున్న కులస్తులు ఆర్యవైశ్యులని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సూర్యాపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా ఆర్యవైశ్యుల దక్కడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడంలో ఆర్యవైశ్యుల పాత్ర వెలకట్టలేనిది అన్నారు . నిరుపేదల కష్టాలు బాధలు చూసి చదివించే మనసు ఉన్న ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందు వరుసలో ఉన్నారన్నారు. శత్రువులంటూ లేకుండా జీవనం సాగించే ఆర్యవైశ్యులు ఎందరికో ఆదర్శం అన్నారు. అన్ని మతాలను గౌరవిస్తూ తమ మతం కోసం ప్రాణాలు సైతం ఇవ్వడానికి వెనకాడ బోరని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజు దేవాలయాలకు తీసుకువెళ్లాలని దీని ద్వారా భారతీయ సంస్కృతి సంప్రదాయం భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లను నాటుతూ వాటిని సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. కరోనా సమయంలో శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కృష్ణపట్నం సంబంధించిన మందును 30 వేల కు పైగా కుటుంబాలకు అందించామని సందర్భంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉంటూ ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్, కే శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు ఫరూక్, గౌరవ చైర్మన్ ఈగ దయాకర్ గుప్తా, జిల్లా అధ్యక్షుడు బచ్చు పురుషోత్తం, గౌరవ సలహాదారులు గోపారపు రాజు, ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు, కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులు మిరియాల సుధాకర్, రాచకొండ శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్ ,సోమ సుమన్, తప్పి అనిల్ కుమార్, కోటా శివ, కర్నాటి కృష్ణ , బొల్లం సురేష్ ,సభ్యులు కొండ అనిల్ కుమార్, శ్రీరంగం రాము, సోమ ధనుంజయ్, మనసాని నాగేశ్వరరావు,మిట్టపల్లి రమేష్, బెలిదే శ్రీనివాస్, మంచాల శ్రీనివాస్, చందా రాజశేఖర్ , గుడిపాటి రమేష్ వెంపటి శబరినాథ్, తల్లాడ రాము, బుక్క రమేష్, బచ్చు నీరజ, తెడ్ల పల్లవి, ఉప్పలంచు కృష్ణ,మహంకాళి సోమయ్య పాల్గొన్నారు.

# 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేసేవరకు పోరాటం ఆగదు




– రంగనాథ్ మిశ్రా కమిషన్ ను వెంటనే అమలుచేయాలి
– దళిత క్రైస్తవులపట్ల అన్నీ రాజకీయ పార్టీల వైఖరి తెలపాలి
– తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ బిషప్ దుర్గం ప్రభాకర్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్, రెవ. డా. జలగం జేమ్స్

**భానుపురి, మే 14 (సూర్య సేన) :** సూర్యాపేట రూరల్ మండలం కేసారం , బేతెస్థ ప్రార్థన మందిరం నందు సూర్యాపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్ ఆధ్వర్యంలో జరిగిన దళిత క్రైస్తవ సమావేశంలో ముఖ్య అతిధిగా తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు గా డిమాండ్ చేశారు.గతంలో భారత ప్రభుత్వం రంగనాథ్ మిశ్రా జాతీయ కమిషన్ (2004)ను ఏర్పాటు చేసిందనీ మాజీ సీజేఐ రంగనాథ్ మిశ్రా అధ్యక్షతన, ఇది 2007లో దళిత క్రైస్తవులు వివక్షను ఎదుర్కొంటున్నారని నివేదికను ప్రభుత్వంనకు సమర్పించారనీ దానిని వెంటనే అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.

మరియు 1950 నాటి రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు దేశం లోని అన్నీ రాజకీయ పార్టీల వైఖరి కూడా తెలపాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం లో రెవ. బొక్క ఏలీయా రాజు, రెవ. డా. డి. జాన్ ప్రకాష్, రెవ. పంది మార్క్,పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ ప్రేమ్ సాగర్,పిట్టల సామెల్,రెవ. సి. హెచ్. కిరణ్ కుమార్,యల్క ప్రభాకర్,మామిడి కృష్ణ, ఎన్.భాస్కర్, డి. రాజు,బాణాల సైమన్, విజయలక్ష్మి,ప్రేమ్ సాగర్, గెర్షోము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిలకడతోనే విజయాలు...

మనిషి లక్ష్య సాధనకై
నిరంతరం శ్రమిస్తాడు
అవాంతరాలు అధిగమించి
అనుకున్న లక్ష్యాన్ని
చేరటానికి కృషి చేస్తాడు

అడుగు అడుగున అడ్డంకులు
ఎదురైన నిలకడగా ఉండి
సాగడమే విజయానికి
తొలి అడుగు
అభివృద్ధికి ముందడుగు

నిలకడగా ఉండే స్థిరనిర్ణయాలే
విజయతీరాలకు చేర్చుతాయి

ఓటములు ఎదురైన
పోరాడే గుణమే
నీ విజయానికి
ప్రేరఖ శక్తి కావాలి

తప్పుల నుండి అనుభవాలు
అనుభవాల నుండి
గుణపాఠాలు నేర్చుకొని
రెట్టింపైన శ్రమతో
పట్టుదలతో ముందుకు
వెళ్ళి ఇతరులకు మార్గదర్శివై
చరిత్రలో నీకృషి చిరస్మరణీయ
స్థాయిలో గుర్తించబడాలి

ప్రకృతి వికటించిన
తుపానులు వచ్చిన
చలించని దృఢ చిత్తంతో
పట్టుదల ఆత్మవిశ్వాసమే
ఆయుధంగా
కొండంత ధైర్యంతో
ముందడుగు వేయాలి

ఓర్పుతో కూడిన ప్రతి
అడుగు నిన్ను విజయ
తీరాలకు చేర్చుతుంది

ఆవేశాన్ని మానుకో
ఆలోచన పెంచుకో
నిలకడైన నిర్ణయాలు
చరిత్ర నిర్మాణానికి
దిక్సూచి అవుతాయి

గుండెల్లో గట్టి సంకల్పం ఉంటే
కొండలైనా తల వంచక మానదు
నిలకడైన నీ శ్రమే నీ ఆయుధం
చెదరని దీక్ష పట్టుదల నీ పెట్టుబడి
తోడుగా నిలిచే నీ సంకల్పమే
చరిత్ర పుటల్లో నీకృషిని
లిఖిస్తాయి నిన్ను స్ఫూర్తిగా
నిలుపుతాయి

కాలం నిన్ను పరీక్షించవచ్చు
లోకం నిన్ను హేళన చేయవచ్చు
సమాజ మార్పుకు నీవు చేసే
పోరాటానికి అడ్డంకులు
సృష్టించవచ్చు
నిరాశ నిస్పృహలు
నదులై పారిన
నీలో ఉన్న దృఢ సంకల్పం
చీకట్లను చీల్చే సూర్యుడిలా
ప్రకాశించాలి

ఓటములు నిన్ను వెనక్కి
నెట్టిన దాన్ని గెలుపుకు
పునాదిగా తీసుకో

అవమానాలను
ఆశీర్వాదాలుగా స్వీకరించు
అభివృద్ధి నీ మంత్రం కావాలి
లక్ష్యం పై గురిపెట్టి
శిఖరానికి చేరుకో

అలసటను ధరి చేరనీయకు
అపజయాల లొంగిపోకు
నీ శ్వాసలో సంకల్పం నింపుకొని
విశ్వవిజేతగా ముందుకు సాగిపో

నీ నమ్మకం నీనిలకడైన ప్రణాళిక
లక్ష్య సాధనకు వేగు చుక్క కావాలి
స్థిర నిర్ణయ శక్తితో వికసిత భారత
లక్ష్య సాధనకు ఉద్యమించాలి
భారత కీర్తి ప్రతిష్టను పెంచాలి



నేదునూరి కనకయ్య అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ జస్టిస్ కుమారయ్య) కరీంనగర్
9440245771

# మాది రైతు పక్షపాతి ప్రభుత్వం





**– రబీలో రైతులు పండించిన చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొంటాం.**

**– ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్నాం.**

**– 4600 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో వేశాం– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వెల్లడి.**

**నల్గొండ, మే 14 (సూర్య సేన) :** దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం చెట్ల చెన్నారం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న అనంతరం అక్కడే రైతులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గడచిన రెండున్నర సంవత్సరాలలో అత్యధికంగా వరి పండించిన కొనుగోలు చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు .ప్రతి రైతుకు మద్దతు ధర వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 22 వేల కోట్ల రూపాయలను చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రబీలో 65 లక్షల ఎకరాలలో 140 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందని తెలిపారు. అందులో 80 నుండి 90 లక్షలు మెట్రిక్ టన్నులు ప్రభుత్వం కొనుగోలు చేయనుందని, ధాన్యం కొనుగోలుకై 18.67 కోట్ల గన్ని బ్యాగులను పిపిసి సెంటర్లకు పంపించినట్లు మంత్రి వెల్లడించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రతి సెంటర్తో పాటు, మండల ,

నియోజకవర్గ స్థాయిలో అధికారులను నియమించామని, ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల వాహనాలను వినియోగించుకునేలా జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు కల్పించామని ,రాష్ట్రవ్యాప్తంగా రబీ ధాన్యం కొనుగోలుకు 8575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని , ఇప్పటివరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని,4600 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందని, రానున్న రెండు, మూడు రోజుల్లో మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు పంపించడం జరుగుతుందని, అలాగే 3000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నామని చెప్పారు. మూడు లక్షల 84,000 మంది రైతుల ధాన్యాన్ని ఇప్పటివరకు కొనుగోలు చేసినట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి ఐదు లక్షల 46000 ఎకరాల్లో 14 లక్షల 65 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం పండిందని, ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా నల్గొండ జిల్లాలో 7 లక్షల 24 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, నల్గొండ జిల్లాలోనే 456 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని ,కోటి 22 లక్షల గన్ని బ్యాగులు ఇచ్చామని, 53,611 మంది రైతులకు మద్దతు ధర చెల్లించి 692 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, రెండు, మూడు రోజుల్లో మరో 400 కోట్లు రైతుల ఖాతాలలో ట్రాన్స్ఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 1000 వాహనాలను రబీ ధాన్యంకై ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు పండించిన ధాన్యాన్ని ఎంఎస్పీ చెల్లించి కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ధాన్యం సేకరణలో పశ్చిమబెంగాల్ కూలీలను వినియోగిస్తున్నందున అక్కడ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా హమాలీల సమస్య ఉత్పన్నమైందని ,తరుగు,తాలు విషయంలో మిల్లర్లు ,ట్రేడర్లు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా 1800 మిల్లులు ఎంఎస్పి ఆపరేషన్ లో పాల్గొంటున్నాయని, 12 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇంటర్మీడియట్ గోదాం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రబీలో రైతులు

పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొంటుందని ,అంతేకాక నిర్దేశించిన సమయంలో రైతుల ఖాతాలలో ధాన్యం డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ట్రాన్స్పోర్ట్ ,హమాలి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఈసారి పెద్ద ఎత్తున పంట వచ్చిందని, రైతులకు కష్టం కలగకుండా రైతుల చెంతకే వచ్చి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొంటున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గతంలో కంటే ఈ రబీలో నల్గొండ జిల్లాలో అత్యధిక ధాన్యం పండిందని ,గతం తో పోలిస్తే 30000 మెట్రిక్ టన్నుల ధాన్యం అధికంగా పండినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో ఏర్పడిన హమాలి, ట్రాన్స్పోర్ట్ సమస్యను పరిష్కరించడం జరిగిందని , బుధవారం ఒక్కరోజే నల్గొండ జిల్లాలో 19000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రానున్న పది రోజుల్లో



ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఏ ఎంఆర్పి కాలువల లైనింగ్ కోసం 450 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరుగుతున్నదని, ఎస్ఎల్ బి సి సొరంగం పూర్తయితే జిల్లాలో మరింత దాన్యం దిగుబడులు పెరుగుతాయి అన్నారు .లారీలు అవసరం ఉంటే మరిన్ని వినియోగించాలని, ఈ సందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో లారీలు అవసరం ఉన్న కొనుగోలు కేంద్రాలకు ముందుగా పంపించాలని చెప్పారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్ పి శరత్చంద్ర పవర్ ,రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్, పౌరరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు మంత్రుల వెంట ఉన్నారు.

# నల్గొండ పట్టణంలో ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ తనిఖీలు





**– ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు**

**నల్గొండ టౌన్, మే 14 (సూర్య సేన) :** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల పరిసర ప్రాంతాల్లో గురువారం ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి, ఎఫ్ఎస్డబ్ల్యూ టెక్నీషియన్ ఎం. వెంకటపతి, ఎఫ్ఎస్డబ్ల్యూ డ్రైవర్ పి. వంశీ పాల్గొన్నారు. డ్రైవ్లో భాగంగా వీధి వ్యాపారులు, టీ దుకాణాలు, ఫుడ్ కార్ట్లు, బేకరీలు, హోటళ్లు తదితర ఆహార వ్యాపార సంస్థలను తనిఖీ చేశారు. వంట నూనెలను టీపీసీ మీటర్తో పరీక్షించడంతో పాటు టీ పొడి, పాలు, మిరప పొడి, పసుపు నమూనాలను ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్స్లో పరీక్షించారు. తాగునీటి నమూనాలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల తయారీ, నిల్వ, విక్రయాల్లో పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని వ్యాపారులకు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ చేతులను తరచుగా శుభ్రం చేసుకోవడం, గ్లౌజులు, హెడ్ క్యాప్స్ వినియోగించడం, పరిశుభ్రమైన దుస్తులు ధరించడం, ఆహార పదార్థాలను మూతపెట్టి ఉంచడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా వీధి వ్యాపారులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ నాణ్యమైన మరియు సురక్షితమైన ఆహార పదార్థాలను మాత్రమే ప్రజలకు అందించాలని అధికారులు కోరారు. వాడిన వంట నూనెలను పూర్తిగా తొలగించి కొత్త నూనెలను వినియోగించాలని సూచించారు. నూనెలను పరిమితికి మించి వేడి చేయరాదని, టీపీసీ శాతం 25 శాతానికి మించకూడదని తెలిపారు. అలాగే వాడిన వంట నూనెలను ఇతరులకు విక్రయించకుండా, ఎఫ్ఎస్ఎస్ఏఐ రూకో (=ఖజూ) పథకం కింద నమోదు చేసుకున్న అగ్రిగేటర్లకే విక్రయించాలని సూచించారు. ఈ విధంగా విక్రయిస్తే వాడిన నూనెలకు నగదు చెల్లించి సేకరిస్తారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సురక్షిత ఆహార విక్రయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# ఖరీఫ్ రైతులకు కేంద్రం శుభవార్త......



**– నమో మంత్ర ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి యర్రం వెంకట రెడ్డి**

**రంగారెడ్డి, మే 14 (సూర్య సేన):** దేశ రైతాంగ సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, న మో మంత్ర ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026–27 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరలు (ఎం ఎస్ పి ) రైతులకు భారీ ఊరటను ఇచ్చే నిర్ణయం అని ఆయన అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతుల ఆదాయ వృద్ధి వ్యవసాయ రంగ బలోపేతం లక్ష్యంగా తీసుకుంటున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా రైతులను నూతన నమ్మకాన్ని పెంచుతున్నాయని అన్నారు.

ఖరీఫ్ పంటలో కనీస మద్దతు ధర పెంపు కోసం కేంద్ర ప్రభుత్వం 2 లక్షల 60 కోట్ల భారీ వ్యయాన్ని ఆమోదించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు. పెట్టుబడి ఖర్చుకు కనీసం 50% లాభం జోడించి కనీస మద్దతు ధరలు నిర్ణయించడం రైతులకు నిజమైన భరోసా కల్పించే చర్యగా అభివర్ణించారు. రైతు కష్టానికి తగిన గిట్టుబాటు ధర కల్పించాలన్న సంకల్పంతోనే పలు పంటల కనీస మద్దతు ధరలను గణనీయంగా పెంచిందని పేర్కొన్నారు. ఒరేయ్ కామన్ రకానికి క్వింటాలుకు 72 రూపాయలు పెంచి 2441 గ్రేడ్ ఏ వరికి2461 నిర్ణయించడం రైతులకు లాభదాయకమని తెలిపారు జొన్నకు 4073 రాగి కి 5205 సజ్జలకు 2900 ఉలువలకు 8200 మొక్కజొన్నకు 2410 నువ్వులకు10346 సన్ఫవర్ కు 8343 పత్తికి 8667 వేరుశనగకు 7517 మేర పెంపు ప్రకటించడం రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వాన్ని నిబద్ధత నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న వ్యయ భారం ఎరువులు విత్తనాలు కార్మికుల ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతుల ఆర్థిక స్థితిని మరింత బలోపేతం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

రైతు సంక్షేమ దేశ అభివృద్ధి పునాది అన్న దృక్పథంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని కొని ఆడారు. రాష్ట్రంలోని రైతులు కేంద్రం ప్రకటించిన ఎమ్మెస్పీలను పూర్తిస్థాయిలో పొందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలు మార్కెటింగ్ వ్యవస్థ మద్దతు ధర అమలు ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రైతాంగానికి అండగా నిలుస్తూ వ్యవసాయ రంగా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చారిత్రాత్మక నిర్ణయాలకు రాష్ట్ర రైతుల తరఫున, యర్రం వెంకటరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# బ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది



– రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

రంగారెడ్డి, మే 14 (సూర్య సేన): బ్రాహ్మణ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. గురువారం నాగోల్ బండ్లగూడలోని వసంత విహార్ ఫంక్షన్ హాల్ లో ఇటీవల బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు చైర్మన్ గా ఎన్నికైన బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ పొన్నాడా సుబ్రహ్మణ్య ప్రసాదులచే మంత్రి ప్రమాణ స్వీకారం చేయించారు. బ్రాహ్మణ సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ప్రభుత్వ రూపొందిస్తుందని రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ దేవాలయాల పునరుద్ధరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధూప దీప నైవేద్య బ్రాహ్మణులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు. అట్టడుగున ఉన్న అన్ని సామాజిక వర్గాలకు ప్రభుత్వం దన్నుగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ గా బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్ గాపొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

**– ఇది నాకు హోదా కాదు బాధ్యత. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్**

ఈ సందర్భంగా బసవరాజు శ్రీనివాస్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ఈ పదవి తనకు హోదా కాదని ఇది ఒక బాధ్యత అని అన్నారు. ఈ పదవిని కాంగ్రెస్ ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతను తూచా తప్పకుండా ముందుకు తీసుకు వెళతానని వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పేద బ్రాహ్మణ కుటుంబాలకు

తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేద బ్రాహ్మణుల కొరకు తన కార్యాలయాల తలుపులు ఎప్పుడూ తెచ్చుకొని ఉంటాయని మీ సమస్యలు నేరుగా తమకు చెప్పిన పరిష్కారం దిశగా అడుగులు వేస్తానని చెప్పారు. వైస్ చైర్మన్ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ , ప్రభుత్వం తనపై పెట్టిన బాధ్యతను నూటికి నూరు శాతం అమలు చేస్తూ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు అక్కడి సిబ్బందికి తన సేవలు అందజేస్తానని అన్నారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో ఇంకా ఇట్టి కార్యక్రమంలో మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలాచార్యులు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చకిరం రాజేశ్వరరావు దేవాదాయ శాఖ కమిషనర్ మంత్రిప్రగడ హనుమంతరావు, అధికా అనే అధికార సభ్యులు భారీగాపాల్గొన్నారు. వివిధ బ్రాహ్మణ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**– కార్యక్రమానికి హైలైట్ గా నిలిచిన సాయి లలిత నృత్యం**

కార్యక్రమానికి ముందుగా కళా రత్న డాక్టర్ చింతా రవి బాలక్రిష్ణ శిష్యురాలు వనస్థలి పురానికి వెలగపూడి సాయి లలిత చేసిన నాట్యాలు ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాయి. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వైద్యం శ్రీనివాసులు అద్భుతంగా వ్యాఖ్యానం చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు.

**– పాత్రికేయులకు సీట్లు ఏవి?**

కోటాను రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులను ఆహ్వానించి అవమానించారు. ఒకటి రెండు మూడు లైన్లలో పెద్దపెద్ద సోఫాలు ఏర్పాటు చేసి ఆ సీట్లు విఐపి లకు అని ప్రకటించడంతో పాత్రికేయులంతా వెనక సీట్లలో పోయి కూర్చోవలసిన పరిస్థితి ఏర్పడింది, ఈ నేపథ్యంలో బాస్ టీం ( బ్రాహ్మణ్ అసోసియేషన్ ఫర్ సోషల్ సర్వీస్) పాత్రికేయులకు అడ్డంగా నిలబడడంతో వార్త కవర్ చేయడంలో చాలా ఇబ్బందులు ఎదురు కొనవలసి వచ్చింది. కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులు నాలుగో స్తంభమైన పాత్రికేయులను గుర్తించకపోవడం దురదృష్టకరం. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ మంత్రి ప్రగడ హనుమంతరావు, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కోట నీలిమ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు పాటించవలసిన సమయం ఆసన్నమైంది......

**– హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏఎస్ శ్రీనివాస్**



రంగారెడ్డి, మే 14 (సూర్య సేన): ఎన్నికల హడావుడి పూర్తి అయ్యి ప్రభుత్వాల ఏర్పాటు పూర్తి కావస్తున్న దశలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పొదుపు మంత్రం జపించారు , అని హ్యూమన్ రైట్స్ పౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ ఏ ఎస్ శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమాసియా యుద్ధ పర్యవసానంగా ఏర్పడిన సంక్షోభాన్ని అధిగమించడానికి కోవిడ్ కాలంలో అనుసరించిన పొదుపు చర్యలు తప్పనిసరి అంటూ పౌరులకు సూచించడం స్వాగతించదగ్గ అంశం అని అన్నారు. ఆయన చెప్పిన వాటిల్లో వర్క్ ఫ్రం హోం, ప్రజా రవాణా వ్యవస్థల వినియోగం, ఏడాది పాటు బంగారం కొనుగోళ్ల నిలిపివేత, విదేశీ ప్రయాణాలు మానుకోవడం, రైతులు యూరియా వాడడానికి తగ్గించడం, వంటివి ఉన్నాయని ఇందులో చాలావరకు పాటించదగ్గవే అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులు మూసివేస్తారని సోమవారం వెల్లడైనా వివరాలను బట్టి చమురు సంస్థలు రోజుకు 1,700 కోట్ల రూపాయల నష్టపోతున్నాయని తెలుస్తోందని గత పది రోజుల్లో మొత్తంగా నష్టాలు లక్ష కోట్ల మీద ఉన్నాయని దాని సారాంశం అని అన్నారు. నిజానికి ఎన్నికల ప్రచార పర్వం మధ్యలో మోడీ ఒకసారి సూచనప్రాయంగా పరిస్థితి తీవ్రతను చెప్పకనే చెప్పారు. కానీ ఎన్నికల అనంతరం పెట్రోల్ ధరలు భారీగా పెరుగుతాయని పర్యవసానంగా అన్ని సరుకులు ధరలకు రెక్కలు వస్తాయని విపక్షాలు ప్రచారం చేయడంతో బిజెపి బెంబేలు పడిపోయి ఇక దానికి జోలికి పోలేదని ఇది ఆనందించదగ్గ విషయమని అన్నారు. దేశ ప్రజల్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ భయాందోళనకు గురి చేస్తున్నారని ఆ పార్టీ ఆరోపించడం వాస్తవమని పశ్చిమాశియా ఉద్రిక్తత ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను బెంబేలెత్తిస్తుందని, హార్మోజు జల సంధి ఇరాన్ అమెరికాలో దిగ్బంధించడంతో ఇంధన సరఫరా నిలిచిపోతుందని మన దేశానికి మాత్రమే వీటన్నిటికీ అతీతంగా మనుగడ సాగుతుందని మన ఆర్థిక వ్యవస్థ అన్నిటిని తట్టుకోగలరని భావించడం అమాయకత్వం అని అన్నారు.

ల చైనా మొదలుకొని ఆస్ట్రేలియా ఫిలిప్పీన్స్ శ్రీలంక తదితర దేశాలు ఇప్పటికే రకరకాల చర్యలు అమల్లోకి తీసుకొని వచ్చాయని ఎగుమతులు అన్ని ఆపివేయాలని దేశంలోని సమృద్ధి కర్మాగారాలను చైనా ఆదేశించడంతోపాటు పెట్రోల్ ధరలను కూడా పెంచిందని జెట్ ఇంధనం ధరలు పెరగడంతో అక్కడి ఎయిర్లైన్స్ సంస్థలు పలు సర్వీసులను నిలిపివేశాయని ఫిలిప్పీన్స్ లో మార్పులోనే జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించిన వారానికి నాలుగు రోజుల పని దినాలు ప్రకటించిందని గుర్తు చేశారు ఆస్ట్రేలియాలో కొన్ని రాష్ట్రాలు ప్రజా రవాణా వ్యవస్థను ఉచిత సర్వీస్గా మార్చడం లేదా టికెట్ ధరలు తగ్గించడం వంటి చర్యలు తీసుకున్నాయని సొంత వాహనాలు వాడడం తగ్గించడమే దీని ఉద్దేశం అని శ్రీలంక కూడా వారానికి నాలుగు రోజుల పని దినాన్ని ప్రకటించింది అని వారానికి ఒకరోజు విద్యాసంస్థలు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించడం పాటు ఇంధనం పై రేషన్ విధించిందని పేర్కొన్నారు.

మన దిగుమతుల్లో బంగారం చమురు సింహభాగం ఆక్రమిస్తాయని 2025 – 26 లో బంగారం దిగుమతుల విలువ 7,200 కోట్ల డాలర్లు మనకు అవసరమైన చమురులో 90 శాతం మేర దిగుమతి చేసుకుంటున్నాం మొన్నటి ఏప్రిల్ 24 మన విదేశీ మారక ద్రవ్య నిలువలు 69,000 కోట్ల డాలర్లు అయితే ఒక్క వారంలోనే అంటే ఈనెల ఒకటి నాటికి అందులో 779 కోట్ల డాలర్ల మేర హరించక పోయాయని ఇదే వరుస కొనసాగితే సంక్షోభం మరింత తీవ్రం అవుతుందని అయితే ఏ మేరకు పొదుపు అవసరము అనేది కూడా చూసుకోవాలని అది మితిమీరిన ఆర్థిక వ్యవస్థకు చేటు తప్పదని కనుక సమతుల్యం పాటించడం అవసరమని శ్రీనివాస్ అన్నారు.

# సంపాదకీయం

శుక్రవారం, మే 15, 2026

## స్వదేశీ ప్రచారం

శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత్‌కు.. స్వయంసమృద్ధి చెందిన భారతదేశమే పునాది. రక్షణ, సాంకేతికత, ఇంధన, అంతరిక్షంతో పాటు తయారీ రంగాల్లో పురోగతి 2047 నాటికి మనల్ని అభివృద్ధి చెందిన భారత్‌గా నిలుపుతుంది'ఇటీవల 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. ఆత్మనిర్భర్ భారత్, మేకిన్ ఇండియా వంటి కార్యక్రమాలను నొక్కిచెబుతూ చేసిన వ్యాఖ్యలివి.యువత స్వదేశంలోనే జెట్ ఇంజిన్లు, సెమీకండక్టర్ చిప్స్, ఇతర సాంకేతిక ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని కోరుతున్నా. తద్వారా మనం స్వయంసమృద్ధి సాధించగలం" అని అన్నారు.స్వయంసమృద్ధి అంటే, కేవలం దేశానికే పరిమితం కాదని.. ఇతర దేశాలతో పరస్పర సహకారం కొనసాగిస్తూ శక్తిసామర్థ్యాలను, స్వయంప్రతిపత్తిని పెంపొందించుకోవడమని కూడా అన్నారు.కార్లు, ఫోన్ల తయారీ నుంచి వస్త్రాలు, ఆహార భద్రత వరకూ భారత్ గత కొన్నేళ్లుగా అద్భుతమైన పురోగతి సాధించింది.అయితే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో గందరగోళ పరిస్థితులు, భారత్‌పై అమెరికా 50 శాతం సుంకాల విధింపు వంటి వాటి కారణంగా, 'స్వదేశీ' ప్రచారం ఊపందుకుంటోంది. వ్యవసాయం, మైనింగ్, ఇనుము, ఉక్కు, వాహనాల విడిభాగాలు, పారిశ్రామిక యంత్రాలు, ఫర్నిచర్, తోలు, పాదరక్షల తయారీ, దేశీయ రక్షణ రంగ ఉత్పత్తులు, ఐటీ, ఇతర డిజిటల్ సేవల రంగాల్లో భారత్ స్వావలంబన సాధించింది.కానీ, ఇంకా విదేశీ ముడి పదార్థాలు, టెక్నాలజీ, రీసర్చ్‌పై ఆధారపడిన అనేక రంగాలున్నాయి.మొబైల్ ఫోన్లు, అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాల తయారీకి అవసరమైన సెమీకండక్టర్ చిప్స్ వంటి హైటెక్ ముడి వస్తువులను భారత్ దిగుమతి చేసుకుంటోంది.అంతేకాకుండా.. చైనా సాంకేతిక నైపుణ్యం, సరసమైన ధరల కారణంగా భారత్ ఈ వస్తువుల కోసం చైనాపై ఎక్కువగా ఆధారపడుతోంది.ఈ సెమీకండక్టర్, ఎలక్ట్రానిక్స్ రంగంలో స్వావలంబన సాధించే దిశగా భారత్ ఇప్పటికే విధానపరమైన నిర్ణయాల విషయంలో చొరవ తీసుకుంది.మేక్ ఇన్ ఇండియా, ఇండియా సెమీకండక్టర్ మిషన్, ప్రొడక్ట్ లింక్డ్ ఇన్సెంటివ్ వంటి స్కీముల ద్వారా భారత్‌లో సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తికి అనువైన వాతావరణాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ముడి పదార్థాలు/వస్తువుల లభ్యత గురించి ఎలిస్టా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సీఎండీ సాకేత్ గౌరవ్ మాట్లాడుతూ, "మేం స్మార్ట్ టీవీలను తయారుచేస్తాం. వాటిలో వినియోగించే ముఖ్యమైన విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. మా ఉత్పత్తులలో వినియోగించే అనేక భాగాలను ఇప్పటికీ దిగుమతి చేసుకుంటున్నాం. అవి భారత్‌లో తయారవడం లేదు" అని చెప్పారు.ఎలిస్టా కంపెనీ ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో రూ.250 కోట్లతో మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌ను ప్రారంభించింది."అలాగే భారతీయ బ్రాండ్లు ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో ఒకటి ఏంటంటే.. ఇక్కడ తయారైన వస్తువులు నాణ్యత పరంగా బాగున్నప్పటికీ, మన వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడతారు" అని సాకేత్ గౌరవ్ అన్నారు.అయితే, రానున్న ఐదేళ్లలో సెమీకండక్టర్స్, ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ స్వయంసమృద్ధి సాధిస్తుందని కూడా ఆయన అన్నారు."ఐదు నుంచి ఆరేళ్లలో ముఖ్యమైన విడిభాగాలను ఇక్కడే తయారు చేయగలమని ఆశిస్తున్నా. ప్రస్తుతం, అందుకు అవసరమైన టెక్నాలజీ, ప్రాసెస్ చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవు" అని సాకేత్ గౌరవ్ చెప్పారు."భారత్‌లో తయారైన ఉత్పత్తులు విదేశీ బ్రాండ్ల కంటే తక్కువ ధరకే లభిస్తాయి. కానీ, వినియోగదారులు విదేశీ బ్రాండ్లనే ఇష్టపడుతున్నారు."ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల నుంచి టర్బైన్ల వరకు, పర్మినెంట్ మాగ్నెట్స్, లైటింగ్, రాడార్ వ్యవస్థలు, ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు, అనేక ఇతర రోజువారీ నిత్యవసరాలతో సహా అనేక ఉత్పత్తుల తయారీకి అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్ కోసం భారత్ దిగుమతులపైనే ఆధారపడుతోంది.భారత్ తనకు అవసరమైన రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో దాదాపు 99 శాతం దిగుమతి చేసుకుంటోంది. అందుకు చైనాపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది.భారత్‌లో రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను రీసైక్లింగ్ చేసే అతిపెద్ద కంపెనీల్లో ఒకటైన అటెరో సీఈవో, కంపెనీ సహ వ్యవస్థాపకులు నితిన్ గుప్తా మాట్లాడుతూ, "భారత్ ప్రస్తుతం 99 శాతం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌ను దిగుమతి చేసుకుంటోంది. కానీ, ఈ పరిశ్రమ పురోగతికి అనువైన వ్యవస్థను అభివృద్ధి చేసినట్లయితే.. భారత్ 70 శాతం అవసరాలను రీసైక్లింగ్ ద్వారా తీర్చుకోవచ్చు" అని అన్నారు.అటెరో కంపెనీ ఇటీవల తన సామర్థ్యాన్ని 300 టన్నుల నుంచి 30 వేల టన్నులకు పెంచుకుంది."చాలా ముఖ్యమైన ఉత్పత్తుల తయారీలో రేర్ ఎర్త్ మెటీరియల్స్ చాలా కీలకం. భారత్ ఈ విషయంలో స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు చేపట్టాల్సి ఉంది. భారత్‌లోనూ రేర్ ఎర్త్ మెటీరియల్స్ నిల్వలు ఉన్నాయి, కానీ ప్రస్తుతం వాటి మైనింగ్ జరగడం లేదు. ప్రపంచంలోని మొత్తం రేర్ ఎర్త్ మెటీరియల్స్‌లో 99 శాతం చైనా నుంచే వస్తున్నాయి, ఈ విషయంలో భారత్ ఇప్పటివరకూ పెద్దగా చేసిందేమీ లేదు" అని నితిన్ గుప్తా అన్నారు."రీసైక్లింగ్ హబ్‌గా మారడం ద్వారా భారత్ తన అవసరాలను తీర్చుకునే దిశగా ముందుకెళ్లొచ్చు.

సూర్యసేన

దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం

సంప్రదించండి: 9951241048








# ఆధ్యాత్మిక శోభతో...

# శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు








తేది 12-05-2026 మంగళవారం రోజు శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలు భాగ్యనగరంలోని వివిధ దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సంతోషిమాత ఆలయంలో కల శ్రీ ఆంజనేయ స్వామికి పంచామృతంతో అభిషేకం, సింధూర పూజలు , 108 మార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ కంచెర్ల గోపన్న (శ్రీ భక్తరామదాసు) గారి 11వ తరం వంశీకులు














శ్రీ కంచెర్ల వెంకట రమణగారు పాల్గొని అందరి క్షేమం కోసం ప్రత్యేక పూజలు జరిపారు. అర్చకులు శ్రీ వెంకటరమణ గారిని సన్మానించి ఆశీర్వదించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దమ్మాయి గూడ, కుషాయిగూడ, నేరెడ్ మెట్, తాడ్ బంద్, ప్యారడైజ్, కేసరి హనుమాన్, ఖైరతాబాద్, చిక్కడ్ పల్లి, అమీర్ పేట్, అలకాపురి, కర్మన్ ఘాట్ మొదలగు దేవాలయాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఈ సందర్భంగా దాదాపు అన్ని దేవాలయాలలో ప్రత్యేక పూజలు మరియు 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం జరగడం విశేషం . శ్రీ కంచెర్ల వెంకట రమణ గారు వివిధ హనుమత్ ఆలయాలకు వెళ్లి లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు చేసి, పారాయణాలలో పాల్గొనడం జరిగింది. అంతే కాకుండ వారు తొమ్మిది గర్భాలయాలలో స్వామి వారికి విశేష పూజలు జరిపి అందరూ బాగుండాలని స్వామి వారిని కోరుకున్నారు. వారు భక్తులకు సనాతన ధర్మం మరియు శ్రీ భక్త రామదాసు గురించి చెప్పడం జరిగింది. భక్తులు, అధిక సంఖ్యలో శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకుని. వడమాలలు, తమలపాకుల మాలలు, పూల మాలలు, శ్రీరామ అని వ్రాసియున్న పత్ర మాలలు సమర్పించారు.

జై శ్రీరామ్ - జై హనుమాన్ అనే నినాదాలతో భక్తులు పారవశ్యం పొందారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగింది. శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన వివిధ ఆలయాల కమిటి సభ్యులను మరియు ఎండోమెంట్ ఆఫీసర్స్ కు శ్రీ కంచెర్ల వెంకట రమణ గారు అభినందించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం....



– 19వ వార్డు బిజెపి కౌన్సిలర్ కీర్తి లవన్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

సూర్యాపేట టౌన్, మే 14 (సూర్య సేన): తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంతన్న, జిల్లా మంత్రివర్యులు ఉత్తమన్న చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సూర్యాపేట 19వ వార్డు బిజెపి మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. 19వ వార్డుకు చెందిన 100 మంది యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న బిజెపి కౌన్సిలర్ కీర్తి లవన్ కు గురువారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సెక్యులర్ భావజాలంతో కాంగ్రెస్ పార్టీ దక్షిణ భారతదేశంలో ఐదు రాష్ట్రాలకు నాలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని సర్పంచ్ ఎన్నికలతో పాటు సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలలో 34 మంది కౌన్సిలర్లు గెలుపొందినట్లు మరో నలుగురు ఇండిపెండెంట్ లు మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి పార్టీ విధానాలను నిరసిస్తూ బిజెపి కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించినట్లు తెలిపారు. రెండో విడతలో కూడా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదల కండ్లల్లో ఆనందం నింపుతామన్నారు. గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సూర్యాపేట మున్సిపాలిటీ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దనే ఉందని జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. చేరికల విషయంలో స్థానికంగా కాంగ్రెస్ జెండా మోసిన సీనియర్ నాయకులను గౌరవించడం కాంగ్రెస్ పార్టీ సాంప్రదాయమన్నారు. ఇందులో భాగంగా స్థానిక సీనియర్ నాయకులను సంప్రదించిన తర్వాతనే బిజెపి కౌన్సిలర్ను పార్టీలో చేర్చుకోవడం జరిగిందన్నారు. పాత కొత్త నాయకులంతా కలసికట్టుగా ఉంటూ సూర్యాపేట పట్టణ అభివృద్ధితో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టతకు పాటుపడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని భావించి

కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ ను తమ పార్టీ కౌన్సిలర్లతో సమానంగా గౌరవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి,మున్సిపల్ వైస్ యండి షఫీ ఉల్లా,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, సీనియర్ నాయకులు పొలగాని బాలు గౌడ్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, 19వ వార్డు కాంగ్రెస నాయకులు బొప్పాని శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి




– నామినేటెడ్ పాలకవర్గాల రద్దుకు రైతు సంఘం డిమాండ్

గరిడేపల్లి ప్రతినిధి, మే 14 (సూర్య సేన) : రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహసీల్దార్ స్రవంతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సహకార సంఘాలు ఏర్పడిన నాటి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తూ పాలక మండళ్లను ఎన్నుకుంటున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా పార్టీ కార్యకర్తలను నామినేటెడ్ సభ్యులుగా నియమించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ విధానం రాజ్యాంగ విరుద్ధమేకాక కోర్టుల్లో కూడా చెల్లదని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే నామినేటెడ్ పాలక మండళ్లను రద్దు చేసి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు పోకల ఆంజనేయులు, అంబటి వెంకటరెడ్డి, షేక్ నబి సాబ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎడవల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తాళ్ల తిరుపయ్య, ఏఐవైఎఫ్ నాయకులు పంగ సైదులు, షేక్ సైదా, కీసర కోటమ్మ, కీసర నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా...


– అక్రమ రవాణా నిర్మూలన లక్ష్యంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం.



సూర్యాపేట, మే 14 (సూర్య సేన) : వరి ధాన్యం తరలింపులో రైతులకు పోలీసులు సహకారిగా ఉండాలని, ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పోలీసు అధికారులకు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల నుండి వరి ధాన్యం ఎగుమతి, మిల్లర్ల వద్ద దిగుమతి, వరి ధాన్యం రవాణా సౌకర్యం, వరి ధాన్యం అక్రమ రవాణా లాంటి అంశాలకు సంబంధించి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీస్ అధికారులతో ఎస్పీ నరసింహ ఐపీఎస్ సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు.

వరి ధాన్యాన్ని తరలించే విషయంలో వాహనాలు సమకూర్చడంలో రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సహకరించాలని, రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అకాల వర్షాలకు వరి ధాన్యం తడవకుండా రైతులను అప్రమత్తం చేయాలని కోరారు. జిల్లాలోకి అంతర్ రాష్ట్ర సరిహద్దు నుండి అక్రమంగా వరి ధాన్యం ప్రవేశించకుండా నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. అక్రమ రవాణా నిరోధించడంలో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల నందు పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇసుక పిడిఎస్ బియ్యం పశువులు వరి ధాన్యం లాంటి అక్రమ రవాణా జరగకుండా తనిఖీలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, డిసిఆర్బీ డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ మగ్దుంఅలీ, ఇన్స్పెక్టర్లు, శివశంకర్, చరమందరాజు, రామకృష్ణా రెడ్డి, రాజశేఖర్, ఎస్సైలు ఏడుకొండలు, శివతేజ, నవీన్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రంగారెడ్డి, మే 14 (సూర్య సేన): బడంగ్ పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని ప్రసాద్ మాట్లాడుతూ ఈ మీట్ ద్వారా విద్యార్థులు కళాశాల మధ్య అనుబంధం మరింత బలోపేతం అవుతుందని తెలిపారు.

పూర్వ విద్యార్థులు తమ అనుభవాలు సూచనలను పంచుకుంటూ విద్యార్థులకు మార్గదర్శనం. మీట్ కోఆర్డినేటర్ నరసింహారాజు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని మీట్ కార్యక్రమాలు నిర్వహించే విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా అలుమిని అసోసియేషన్ సభ్యులు పోలే శ్రీకాంత్, ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ పి మధుకర్ ,హే కిరణ్ ,ఎస్ బాలరాజుతదితరులు సమావేశంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ రాజకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఐటివి రేవతి, ఆంగ్ల విభాగం నరసింహరాజు, గణిత విభాగం చిన్న వెంకటరెడ్డి, ఎకనామిక్స్ విభాగం డాక్టర్ రామరాజు, బాటని జ్యోతి, కెమిస్ట్రీ విభాగం నరసింహ ,కామర్స్ విభాగం కిరణ్మయి ,ఫిజిక్స్ విభాగం తదితర అధ్యాపకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# లక్కవరం ఘర్షణ ఘటనలో ఇరువర్గాలపై కేసులు

– తహసీల్దార్ ఎదుట బైండో వర్ చేసిన పోలీసులు

హుజూర్నగర్ ప్రతినిధి, మే 14 (సూర్య సేన) : లక్కవరం గ్రామంలో ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ సందర్భంగా జరిగిన ఘర్షణ ఘటనలో ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు హుజూర్నగర్ ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 13న గ్రామ సర్పంచ్ గవిని లింగస్వామి, ఉపసర్పంచ్ కస్తాల శాంతయ్య వర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేయడంతో కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గురువారం ఇరువర్గాల వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి, భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండో వర్ చేసినట్లు పేర్కొన్నారు. బైండో వర్ నిబంధనలను ఉల్లంఘిస్తే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# క్షుద్ర పూజల పేరుతో 54 గ్రాముల బంగారం అపహరణ





– నిందితుడి అరెస్ట్, బంగారం రికవరీ, రిమాండ్‌కు తరలింపు.

సూర్యాపేట / చివ్వెంల, మే 14 (సూర్య సేన) : చివ్వెంల పోలీస్ స్టేషన్ లో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ మహేష్ కేసు వివరాలను వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లికి చెందిన పేర్ల చిరంజీవి వయస్సు: 48 సం. లు , వృత్తి: చెట్టు మూలికల అమ్మకం నివాసం: దంతాలపల్లె గ్రామం మండలం మహబూబాబాద్ జిల్లా వృత్తిరీత్యా నాటు మందులు అమ్ముతుంటాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దైవ భక్తి గల ప్రజలను మోసం చేయడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలో కుడకుడ (స్నేహ నగర్) నివాసి లింగంపల్లి మమత కుటుంబంతో పరిచయం పెంచుకున్నాడు. వారి ఇంట్లో అనారోగ్య సమస్యలు, మరణాలు సంభవిస్తుండటంతో.. “మీ ఇంట్లో క్షుద్ర శక్తులు ఉన్నాయని, చేతబడి జరిగిందని” నమ్మించాడు. శాంతి పూజల పేరుతో, తేదీ 08.05.2026 న మమత ఇంటికి వెళ్లిన చిరంజీవి, పూజ చేస్తూ ఆమె మెడలోని పుస్తెల తాడుతో పాటు ఇంట్లోని చంద్రహారం, గోల్డ్ చైన్, బిళ్ళను తీసుకున్నాడు. వాటిపై చేతబడి ఉందని నమ్మించి, ఒక మట్టి గురుగిలో వేసినట్లు నటిస్తూ చాకచక్యంగా తన సంచిలోకి మార్చుకున్నాడు. ఆ గురుగిను 21 రోజుల వరకు తెరవకూడదని చెప్పి అక్కడి నుంచి పరారయ్యాడు. తరువాత వారికి అనుమానం వచ్చి అట్టి గురుగిని ఓపెన్ చేయడంతో అందులో బంగారం లేదు, లింగంపల్లి మమతా ఫిర్యాదు మేరకు చివ్వెంల ఎస్ఐ మహేశ్వర్ కేసు నమోదు చేసినారు. గురువారం వాహనాల తనిఖీ లో భాగం గా నిందితుడు సూర్యాపేటలో ఆ బంగారాన్ని తాకట్టు పెట్టేందుకు హోండా షైన్ బైక్ (టూ 05 ఖీచీ 2199) పై వస్తుండగా, అయిలాపురం శివారులో పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన చిరంజీవిని పట్టుకుని తనిఖీ చేయగా, అతని వద్ద ఉన్న 54.198 గ్రాముల బంగారం బయటపడింది. విచారణలో నిందితుడు తన నేరాన్ని అంగీకరించాడు.

నిందితుడిని అరెస్ట్ చేసి, 54 గ్రాముల బంగారం, బైక్, ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు ఇలాంటి మూఢనమ్మకాలను నమ్మి మోసపోవద్దని పోలీసులు సూచించారు. ఇట్టి కేసు విచారణ సీఐ జి. రాజశేఖర్ పర్యవేక్షణలో ఎస్సై వి. మహేశ్వర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ ని సన్మానించిన గరిడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు....




గరిడేపల్లి ప్రతినిధి మే 14 (సూర్య సేన) : గరిడేపల్లి పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీకాంత్ గౌడ్‌ను గురువారం గరిడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఆయనకు పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి నూతన ఎస్ఐ పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు ఎల్లప్పుడూ ముందుంటారని, పోలీసు యంత్రాంగానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడుగుంట్ల బిక్షం, ప్రధాన కార్యదర్శి పెండెం సుందరయ్య, సభ్యులు సైదిరెడ్డి, గుంటూరు రాము, కొంపల్లి కృష్ణశాస్త్రి, గోరంట్ల శ్రీనివాస్, ఉపేందర్, లక్ష్మారెడ్డి, అబ్దుల్ రెహమాన్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య నిత్యఅన్నదాన సత్రం...



– కమిటీ అధ్యక్షుడిగా గజ్జి ప్రభాకర్ ఏకగ్రీవ ఎన్నిక

హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 14 (సూర్య సేన) : శ్రీ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆర్యవైశ్య నిత్యఅన్నదాన సత్రం కమిటీ అధ్యక్షుడిగా గజ్జి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం హుజూర్‌నగర్‌లోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజయ్య ఆధ్వర్యంలో గజ్జి ప్రభాకర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. మానవతా దృక్పథంతో అందరినీ కలుపుకుని ముందుకు సాగే వ్యక్తిగా గజ్జి ప్రభాకర్‌కు మంచి పేరు ఉందన్నారు. సమాజ అభివృద్ధి, అందరి ఉన్నతి కోసం ఆలోచించే వ్యక్తిని కమిటీ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఓరుగంటి నాగేశ్వరరావు, కుక్కడపు రామ్మోహన్‌రావు, ఊరె వెంకయ్య, జూలకంటి ఉపేందర్, కరాలపాటి పాపారావు, జూలకంటి సత్యనారాయణ, సిహెచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ...



గరిడేపల్లి ప్రతినిధి, మే 14 (సూర్య సేన) : గరిడేపల్లి మండల పరిధిలోని గారకుంట తండ గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఫౌండర్ గుగులోతు నీలాహేమ్లా నాయక్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వేసవికాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ఉపాధి కూలీలు త్వరగా పనులు ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని సూచించారు.

వడదెబ్బతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు ఎవరూ గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో కూడా హెచ్ఎన్ఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్, గ్రామ పెద్దలు రవీందర్ నాయక్, బాలు నాయక్, సుక్కో నాయక్, పులియ్య నాయక్, నందా నాయక్, శంకర్ నాయక్, పుల్‌సింగ్, నాగు, జయత్రామ్, మహిళలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఈఓగా మహాలక్ష్మి...



– మర్యాద పూర్వకంగా కలిసిన టిపిఆర్ఎంఈయు నేతలు

సూర్యాపేట, మే 14 (సూర్య సేన) : సూర్యాపేట జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా మహాలక్ష్మి భాధ్యతలు స్వీకరించారు. డిప్యూటీ సీఈఓను గురువారం తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పంతిని శ్రీధర్ నాయుడు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుయ్యని ప్రసాద్, సహాధ్యక్షుడు శ్రీనివాస్ రావు, కోశాధికారి మణి కుమార్, ఉపాధ్యక్షులు యాసీన్, దశరాధ, ఆర్గనైజింగ్ సెక్రటరీ హసన్ అలీ, సభ్యులు శ్రీనివాస్ చారి, మదన్మోహన్ రెడ్డి, పద్మనాభం, రాజశేఖర్, నాగేశ్వర్ రావు, మల్లేష్, మహిళా సభ్యులు శిల్పిక, ప్రియాంక, నాగలక్ష్మి, రాధాకుమారి, మంగమ్మ, మమత, సుమలప్రియ, జ్యోతి, నర్సింహా రావు, బాబురావు, కోటేశ్వరరావు, ఖాసీం బాబు, మహేష్, సంపత్ కుమార్, మహేష్ నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు అందరు బాధ్యత...



పెన్ పహాడ్ మే 14 (సూర్య సేన) : గ్రామంలో బాలహక్కులు అందరు బాధ్యతని గ్రామ సర్పంచ్ వగ్గు కిరణ్, ఎయిడ్ ఎన్జీవో జిల్లా బాధ్యులు ఒగ్గు సోమన్న అన్నారు.

గురువారం మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం గ్రామపంచాయతీలో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలలపై లైంగిక దాడులు అరికట్టడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిషేధం అంటే అంశాలను నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అఖిల్ , ఏఎన్ఎం జయశ్రీ, ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాస్, వార్డు సభ్యులు పేర్ల గణేష్,, ఎరకచర్ల వెంకన్న, బాధవత్ మహేష్, రావుల వెంకన్న, ధరావత్ పద్మ, అశకార్యకర్తలు ఇందిర, నాగమ్మ ,నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# వాటర్ ట్యాంకర్స్ కు ఫుల్ డిమాండ్

హైదరాబాద్, మే 14 (సూర్య సేన) : హైదరాబాద్‌పై సమ్మర్ ప్రభావంతో నీళ్ల ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. కొద్దిరోజులుగా నీళ్ల ట్యాంకర్ల కో?సం బుకింగ్స్ పెరిగాయి. నీళ్ల ట్యాంకర్లకు డిమాండ్ పెరగడంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పగటి వేళలో గృహ అవసరాల కోసం ట్యాంకర్లు పంపిస్తున్నారు. రాత్రి వేళల్లో కమర్షియల్ అవసరాల కోసం ట్యాంకర్లు సరఫరా చేస్తున్నారు. నగరంలోని పలుప్రాంతాల్లో కొద్ది రోజులుగా ట్యాంకర్ల బుకింగ్స్ భారీగా పెరిగాయని చెబుతున్నారు. హైదరాబాద్‌పై వేసవికాలం ఎఫెక్ట్ కనిపిస్తోంది.. బోర్లలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో నీళ్లకు డిమాండ్ పెరిగింది. నగరంలో ట్యాంకర్లకు గిరాకీ పెరిగింది.. కొద్దిరోజులుగా బుకింగ్‌లు చాలా పెరిగాయి. ఈ క్రమంలో వాటర్ బోర్డు అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పగటిపూట గృహ అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళల్లో కమర్షియల్ అవసరాల కోసం నీళ్లను సరఫరా చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో నీళ్ల ట్యాంకర్లను పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నగరంలో రోజుకు ఏకంగా 11వేలకు పైగా ట్రిప్పుల నీళ్లు డెలివరీ చేస్తున్నారు. ట్యాంకర్ బుక్ చేసుకున్న 24 గంటల్లోనే ట్యాంకర్ అందిస్తున్నారు. అంతేకాదు హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు ట్యాంకర్లు ద్వారా నీళ్లు సరఫరా చేస్తున్నారు.గ్రేటర్ నగరం పరిధిలో 30 ప్రాంతాల్లో నీళ్ల ట్యాంకర్లకు డిమాండ్ పెరిగింది. నిజాంపేట, కూకట్‌పల్లి, ఎర్రగడ్డ, వెంకటగిరి, ఎల్లారెడ్డిగూడ, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కొండాపూర్, మాదాపూర్, హాఫీజ్‌పేట, మణికొండ, గచ్చిబౌలి, టీఎన్‌జీఓస్ కాలనీ, షేక్‌పేట వంటి ప్రాంతాలు ఉన్నాయి. నగరంలోని



వాటర్ బోర్డు ఆధ్వర్యంలో మొత్తం 11233 ట్యాంకర్ల ద్వారా 11వేల ట్రిప్పులు నీళ్లు సరఫరా చేస్తున్నారు. ఆన్‌లైన్ ద్వారా మొత్తం 84 ఫిల్లింగ్ స్టేషన్ల వారీగా సరఫరాను పర్యవేక్షిస్తున్నారు. ఐటీ విభాగం ద్వారాడాష్ బోర్డును సిద్ధం చేయించారు. ఒకవేళ బుకింగ్‌లు ఏవైనా పెండింగ్ ఉంటే తెలిసేలా ప్లాన్ చేశారు.వంద లోపు బుకింగ్స్ పెండింగ్ ఉంటే ఓ కలర్, అదే 200 వరకు పెండింగ్ ఉంటే మరో కలర్, 200లకు పైగా ట్యాంకర్ల పెండింగ్‌లో ఉంటే మరో కలర్ ఉండేలా రూపొందించారు. ఇలా ట్యాంకర్లకు సంబంధించిన వివరాలు డిస్‌ప్లే అవుతున్నాయి. ఒకవేళ పెండింగ్ ఉంటే.. ఆయా వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ల వారీగా అధికారులను అలర్ట్ చేస్తారు. రోజువారీ బుకింగ్‌లతో పాటుగా డెలివరీ, పెండింగ్ ఉన్నవి ఈజీగా తెలుసుకోవచ్చు. ఒకవేళ ఎక్కువగా బుకింగ్స్ పెండిగ్ ఉంటే కారణాలు తెలుసుకుని వారికి 24 గంటల్లోగా ట్యాంకర్ సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. డిమాండ్‌కు సరిపడా ట్యాంకర్లు పంపేందుకు అర్ధరాత్రి వరకు ఫిల్లింగ్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. అవరసమైన చోట్ల ఫిల్లింగ్ స్టేషన్లను పెంచారు.

# బెంగాల్ సీన్ రిపీట్ అవుతుందా

హైదరాబాద్, మే 14 (సూర్య సేన) : తెలంగాణా రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకుని రావాలని ప్రధాని నరేంద్ర మోడీ కోరారు. తమ పార్టీకి ఒక్క చాన్స్ ఇవ్వాలని ఆయన తెలంగాణా ప్రజలకు వినతి చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ కి అధికారం ఇస్తే తెలంగాణా ప్రగతిపథంలో దూసుకుని పోతుందని మోడీ చెప్పుకొచ్చారు. తెలంగాణా రాష్ట్రాన్ని పాలకులు అవినీతి మయం చేశారు అని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ ఏలుబడిలో ఎక్కువ అవినీతి జరిగిందని అన్నారు. అందుకే ఆ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండేళ్ళు పై దాటిందని కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అభివృద్ధి చేయకుండా నమ్మించి మోసం చేస్తోంది అని నరేంద్ర మోడీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను ప్రజలు తరిమికొట్టి కాషాయానికి పట్టం కట్టాలని ఆయన కోరారు.పశ్చిమ బెంగాల్ ప్రజలు అక్కడ అవినీతి ప్రభుత్వాన్ని ఓడించి బీజేపీ పాలనకు పట్టం కట్టారు అని మోడీ చెప్పుకొచ్చారు. దేశమంతటా బీజేపీ ప్రభంజనం వీస్తోందని ఆయన చెప్పారు. ఇక బీఆర్ఎస్ కాంగ్రెస్ లను ఓడించి ఈసారి చాన్స్ బీజేపీకి ఇవ్వమని ఆయన కోరారు. ఒక్క చాన్స్ ఇస్తే చాలు అద్భుతమైన ఫలితాలను అందిస్తామని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పెడతామని కూడా అంటున్నారు. అయితే ప్రజలు సిద్ధంగా ఉన్నారా అన్నది పక్కన పెడితే తెలంగాణా బీజేపీ రెడీగా ఉందా అన్న చర్చ ముందుకు వస్తోంది. బాధ్యతగల పౌరుడిగా గుర్తించండి.మిగిలిన రాష్ట్రాలలో బీజేపీ గెలుపు కోసం పార్టీ క్యాడర్ అంతా రోడ్డున ఉంటారు. నాయకులు సైతం వీధుల్లోకి వస్తారు. బెంగాల్ లో గత పదేళ్ళుగా బీజేపీ పడిన కష్టమే ఈ రోజు విజయం. ఒక్కో నాయకుడిదీ ఒక్కో వీరోచిత పోరాటం. బెంగాల్ లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ని ఎదిరించి నిలబడడం అంటే మాటలు కాదు, కానీ తెగించి వచ్చారు. అలా చేయడం వల్లనే పార్టీ బతికింది. ప్రజా సమస్యల మీద పోరాటం చేయడం వల్లనే బీజేపీ వైపు జనాలు చూశారు. ఆ విధంగా ప్రభుత్వ వ్యతిరేకత కాస్తా బీజేపీ వైపు మళ్ళింది. తెలంగాణాలో బీజేపీ చూస్తే మూడు గ్రూపులూ ఆరు వర్గాలుగా ఉంది. అందరూ నాయకులే అన్నట్లుగా ఉంది గతంలో కాంగ్రెస్ ఏ విధంగా ఉందో ఆ పరిస్థితి ఉందని అంటున్నారు. ఇపుడు తెలంగాణా కాంగ్రెస్ ఏకీకృతం అవుతోంది. రేవంత్ రెడ్డి అందరినీ కలుపుకుని పోతున్నారు. కానీ బీజేపీలో మాత్రం ఆ పరిస్థితి లేదని అంతా అంటున్నారు నరేంద్ర మోడీ స్వయంగా రంగంలోకి దిగి బీజేపీని కదిలించాల్సి వస్తోంది. కానీ ఈ తరహా ఉత్సాహాన్ని సభలు పెట్టి పార్టీ నేతలు చేయాల్సి ఉంది కదా అని అంటున్నారు. మొత్తానికి చూస్తే సౌత్ కి గేట్ వేగా తెలంగాణాను బీజేపీ పెద్దలు భావిస్తున్నారు కానీ తెలంగాణా బీజేపీ నేతలు సమాయత్తం అయితేనే అది సాధ్యపడుతుంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# బండి చుట్టూ రాజకీయం...


హైదరాబాద్,మే 14 (సూర్య సేన) : తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వ్యక్తిగత స్థాయికి చేరుకున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు ఇప్పుడు కేవలం ఒక నేరపూరిత దర్యాప్తుగా మిగలకుండా, రాష్ట్రంలో రాజకీయ సెగలు పుట్టిస్తోంది. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, శేరిలింగంపల్లి వంటి ప్రధాన ప్రాంతాల్లో బండి భగీరథ్ పరారీ అంటూ వెలిసిన పోస్టర్లు ఈ వివాదాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. అసలు ఈ పోస్టర్లు ఎవరు వేశారు? దీని వెనుక ఉన్న రాజకీయ శక్తులు ఏవి? అన్నది పక్కన పెడితే, ప్రత్యర్థిని దెబ్బతీయడానికి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఈ వ్యవహారం రెండు భిన్నమైన కథనాల మధ్య నలుగుతోంది. ఒక వైపు, ఒక మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగిందని, ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారని ప్రాసిక్యూషన్ చెబుతోంది. మరోవైపు, ఇది పక్కాగా ప్లాన్ చేసిన హనీ ట్రాప్ అని, రూ. 5 కోట్ల వరకు డిమాండ్ చేస్తూ బ్లాక్‌మెయిల్ చేశారని భగీరథ్ తరపున కౌంటర్ ఫిర్యాదు నమోదైంది. చట్టం తన పని తాను చేసుకుపోవాల్సి ఉండగా, సోషల్ మీడియా వేదికగా సాగుతున్న ట్రోలింగ్ ఈ కేసులో అసలు బాధితులు ఎవరో తేల్చలేనంత గందరగోళాన్ని సృష్టిస్తోంది.సాధారణంగా ఏదైనా కేసు నమోదైనప్పుడు దర్యాప్తుకు సహకరించాల్సిన బాధ్యత నిందితులపై ఉంటుంది. అయితే, బుధవారం సిట్ విచారణకు భగీరథ్ హాజరుకాలేదు. హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ పూర్తయిన తర్వాత వచ్చేలా రెండు రోజుల తరవాత వస్తానని సమాచారం పంపారు. బండి సంజయ్ రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే తన కుమారుడిని బలి చేస్తున్నారని, ఇది తనపై జరుగుతున్న పొలిటికల్ హిట్ జాబ్ అని ఆరోపిస్తున్నారు. అధికార పక్షం మాత్రం.. నేరం చేసింది ఎవరైనా చట్టం ముందు సమానమేనని, బాధితురాలికి న్యాయం జరగాల్సిందేనని



పట్టుబడుతోంది. మరో వైపు బీఆర్ఎస్ నేతలు బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఆయన రాజీనామా చేయాలంటున్నారు. ఈ రాజకీయ యుద్ధంలో బాధితురాలి కుటుంబానికే ఎక్కువ సమస్యలు వస్తున్నాయి. రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు బురద చల్లుకునే క్రమంలో, బాధితురాలి గుర్తింపును గానీ, ఆమె మానసిక స్థితిని గానీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలోని కొందరు నేతలు ఈ సమస్యను పరిష్కరించడానికి వివాహం వంటి వింత సలహాలు ఇవ్వడం, దానికి టీపీసీసీ ఖండన తెలపడం వంటివి చూస్తుంటే.. ఈ అంశం ఎంతటి అయోమయానికి గురైందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ రాజకీయాల్లో నేతలను వ్యక్తిగతంగా దెబ్బతీయడానికి వారి పిల్లలను, కుటుంబ సభ్యులను వాడుకునే సంస్కృతి పెరిగిపోవడం ఆందోళనకరమన్న అభిప్రాయం వినిపిస్తోంది. అది భగీరథ్ అయినా, మరెవరైనా.. నేరం నిరూపితమైతే చట్టపరమైన శిక్ష అనుభవించాలి. కానీ, దర్యాప్తు పూర్తికాకముందే పోస్టర్లతో వేధించడం , రాజకీయ కుట్రలంటూ తప్పించుకునే ప్రయత్నం చేయడంపై విమర్శలు వస్తున్నాయి. చివరకు కోర్టులో తేలాల్సిన అంశాన్ని వీధి పోరాటంగా మార్చడం వల్ల వ్యవస్థల పట్ల ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉందన్న ఆందోళనవ వ్యక్తమవుతోంది.

# ఆగని మిల్లర్ల మాయజాలం

నిజామాబాద్,మే 14 (సూర్య సేన) : మిల్లర్ల మాయజాలానికి రైతన్నలు బలవుతున్నారు. ప్రభుత్వం ఒక వైపు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని అమ్ముకొని మద్దతు ధర పొందాలని చెప్తున్నా ఆచరణలో మాత్రం రైతన్న లు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ప్రతి సీజన్లో లక్షల క్వింటాళ్ల ధాన్యం తరుగు పేరిట కొనుగోలు కేంద్రాల్లో నొక్కేయడమే కాకుండా మిల్లర్లు సైతం తరుగు తీసి కాంటా పెట్టుకుంటున్నారు. దీంతో రెండు చోట్ల రైతన్నలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. కామారెడ్డి జిల్లాలో వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అసలే ఆలస్యంగా ఏర్పాటు చేసిన అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యాన్ని తరువు పేరుట నిలువు దోపిడికి గురిచేస్తున్నారు. క్వింటాలకు నాలుగు కిలోల నుంచి 10 కిలోల వరకు తరుగు తీస్తు తూకం వేస్తున్నారు. ఉన్నతాధికారులు వచ్చినప్పుడు మాత్రం క్వింటాలకు నాలుగు కిలోలు మాత్రమే తరుగు తీస్తున్నట్లు నటిస్తున్నారు. నిత్యము మాత్రం రైతులను తరుగు పేరిట నిలువు దోపిడికి గురిచేస్తున్నారు.రైస్ మిల్లర్రు, అధికారులు, కొనుగోలు కేంద్రాల సెంటర్ నిర్వాహకులు సైతం కుమ్మక్కై రైతులను దోపిడీకి గురి చేస్తున్నారు. దీంతో రైతులు నిలువునా నష్టపోతున్నారు. అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోకపోవడంతో దాన్యం కాంట కావడమే తమ కష్టాలు తీరుతున్నాయని రైతులు సర్దుకుంటున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చిన నుంచి రైతన్నలకు తంటాలు తప్పడం లేదు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాకులు, అధికారులు చూడాలని ఒకవైపు కలెక్టర్ కొనుగోలు కేంద్రాల సందర్శనాల్లో చెబుతున్న ఆచరణలో మాత్రం అధికారులు అమలు చేయడం లేదు. వర్షాకాలం, వేసవికాలంలో వరి ధాన్యం చేతికి రాగానే ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని భావిస్తున్న రైతులకు అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై తరుగూ పేరిట దోపిడి చేస్తున్నారని రైతు లు ఆరోపిస్తున్నారు.కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిన తర్వాత తేమా శాతం వచ్చిన తర్వాతే ధాన్యాన్ని కాంటా పెడుతున్నారు. దీంతోపాటు మరికొంత తరుగు తీయడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు.



# రామగుండం-మణుగూరు రైల్వే లైన్



కరీంనగర్, మే 14 (సూర్య సేన) : ఉత్తర తెలంగాణ ప్రజల పాతికేళ్ల నిరీక్షణకు తెరపడింది. రామగుండం-మణుగూరు నూతన రైల్వే లైన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపడమే కాకుండా.. 2026-27 బడ్జెట్‌లో ఏకంగా రూ.2911.84 కోట్ల నిధులు కేటాయించింది. సుమారు 208 కిలోమీటర్ల పొడవైన ఈ రైల్వే మార్గం సింగరేణి బొగ్గు రవాణాకు కీలకమైన 'కోల్ కారిడార్'గా మారనుంది. మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు అనుసంధానం కల్పిస్తూనే, భద్రాచలం-రామగుండం మధ్య ప్రయాణ దూరాన్ని 90 కిలోమీటర్ల మేర తగ్గించనుంది. ప్రస్తుతం ఈ లైన్ నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయి.ఉత్తర తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చే సరికొత్త రైల్వే ప్రాజెక్టు పట్టాలెక్కడానికి సర్వం సిద్ధమైంది. రామగుండం-మణుగూరు మధ్య రైల్వే లైన్ ఏర్పాటు చేయాలన్న పాతికేళ్ల నాటి కల ఇప్పుడు సాకారమవుతోంది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడమే కాకుండా.. పనుల వేగవంతానికి 2026-27 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో రూ.2911.84 కోట్ల భారీ నిధులను కేటాయించింది. దీంతో దశాబ్దాల కాలంగా సాగుతున్న ప్రజల నిరీక్షణకు తెరపడటమే కాకుండా.. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు పడనున్నాయి.ఈ రైల్వే మార్గం కేవలం ప్రయాణికుల కోసమే కాకుండా.. సింగరేణి బొగ్గు గనుల ప్రాంతాలను కలుపుతూ ఒక వ్యూహాత్మక కోల్ కారిడార్‌గా రూపుదిద్దుకోనుంది. దీనివల్ల బొగ్గు రవాణా వ్యయం గణనీయంగా తగ్గడమే కాకుండా, రవాణా ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. ప్రస్తుతం భద్రాచలం నుంచి రామగుండం చేరుకోవడానికి సుమారు 286 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి ఉండగా.. ఈ కొత్త లైన్ అందుబాటులోకి వస్తే ఆ దూరం 90 కిలోమీటర్ల మేర తగ్గిపోనుంది. ఇది ఇటు సింగరేణి సంస్థకు, అటు ప్రయాణికులకు పెద్ద ఊరటనిచ్చే అంశం.మొత్తం 207.80 కిలోమీటర్ల పొడవైన ఈ నూతన బ్రాడ్ గేజ్ మార్గం పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపురం వద్ద ప్రారంభమై మంథని, భూపాలపల్లి, మేడారం, తాడ్వాయి, కాటాపురం మీదుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వరకు సాగనుంది. ముఖ్యంగా ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర జరిగే మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు రైలు సౌకర్యం కలగడం ఈ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం. గతేడాది మే నెలలోనే భూసేకరణ ప్రకటన వెలువడగా.. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో సర్వేలు, భూపరీక్షలు పూర్తి కావడంతో పనులు వేగంగా మొదలుకానున్నాయి.ఈ ప్రాజెక్ట పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే న్యూఢిల్లీ-చెన్నై గ్రాండ్ ట్రంక్, నాగ్‌పూర్-విజయవాడ సెక్షన్లకు ఇది ఒక బలమైన ప్రత్యామ్నాయ మార్గంగా నిలుస్తుంది. భవిష్యత్తులో దీనిని భద్రాచలం-కొవ్వూరు మార్గంతో అనుసంధానించడం ద్వారా విశాఖపట్నం పోర్టు వరకు రవాణా సౌకర్యాలను మెరుగుపరచవచ్చని అధికారులు భావిస్తున్నారు. రూ.4 వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టును వచ్చే 10-15 ఏళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కాగా, రామగుండం-మణుగూరు రైల్వే మార్గం ఆమోదం శుభపరిణామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడారం వంటి మారుమూల ప్రాంతాలకు దీనివల్ల ప్రయాణ సౌకర్యాలు మెరుగవుతాయని చెప్పారు. అనేక పర్యాయాలు కేంద్ర రైల్వే శాఖకు విన్నవించానని.. పార్లమెంట్‌లోనూ మాట్లాడినట్లు ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# వర్క్ ఫ్రమ్ హోమ్ తో రోజుకు 4 కోట్ల ఆదా

హైదరాబాద్,మే 14 (సూర్య సేన) : మనదేశంలో పేరుపొందిన ఐటి నగరాలలో హైదరాబాద్ ముందు వరుసలో ఉంటుంది. ఫార్మా లో కూడా హైదరాబాద్ నగరానికి తిరుగులేని స్థాయి ఉంది. అతిపెద్ద కంపెనీలు.. అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఫలితంగా హైదరాబాద్ స్థాయి గ్లోబల్ రేంజ్ ను మించిపోయింది. మన దేశ ఆర్థిక రాజధాని ముంబైతో హైదరాబాద్ పోటీ పడుతుంది. హైదరాబాద్ నగరంలో పెద్ద పెద్ద కంపెనీలు ఏర్పాటైన నేపథ్యంలో.. ఉద్యోగులు కూడా అదే స్థాయిలో ఉన్నారు. హైదరాబాదులోనే వారు స్థిర నివాసం ఏర్పరచుకోవడంతో.. హైదరాబాద్ నగరం అంతకంతకు విస్తరిస్తోంది.హైదరాబాదు నగరంలోని ఐటీ కారిడార్ ప్రాంతంలో దాదాపు తొమ్మిది లక్షల మందికి పైగా పనిచేస్తున్నారు. వీరిలో చాలామంది సొంత వాహనాలలో ఆఫీస్ కు వస్తుంటారు. కొన్ని కంపెనీలు గతంలో ప్రయాణ సౌకర్యాన్ని అందించేవి. ఖర్చులను తగ్గించుకోవడానికి చాలావరకు కంపెనీలు ప్రయాణ సౌకర్యాన్ని తగ్గించేశాయి. దీంతో ఉద్యోగులు మొత్తం సొంత వాహనాలలో కార్యాలయాలకు వస్తున్నారు.




# మళ్లీ గుడివాడ రాజకీయాల్లోకి నాని

విజయవాడ, : మాజీ మంత్రి కొడాలి నాని గుడివాడ రాజకీయాల్లోకి మళ్లీ ఎంట్రీ ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత క్రియాశీల రాజకీయ కార్యక్రమంలో ప్రత్యక్షమయ్యారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో ఆయన పాల్గొన్నారు. గతంలో కోర్టు వాయిదాలకు.. ముందస్తు బెయిల్ షరతుల్లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సంతకాలు పెట్టడానికి వచ్చి వెళ్లిపోయేవారు. కానీ ఈ సారి రాజకీయ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న కొడాలి నాని, గవర్నర్‌కు అందించే వినతిపత్రంలో సంతకం చేశారు. ఆ తర్వాత, వినతి పత్రాలను జిల్లా కమిటీకి అందించే పార్టీ శ్రేణుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులతో కొడాలి నాని మాట్లాడారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్య అందాలనే మంచి సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు పునాదులు వేశారని కొడాలి నాని తెలిపారు. వైసీపీ పాలనలో ఐదు కళాశాలలు పూర్తి అయ్యాయన్నారు. మరో ఐదు కళాశాలల నిర్మాణం తుది దశకు చేరుకున్నాయని కానీ వాటిని పూర్తి చేయలేదన్నారు. పేద ప్రజలు, విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కళాశాలలు, హాస్పిటల్స్ ప్రైవేటీకరణ దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను అడ్డుకోవాలంటే మాజీ సీఎం జగన్ ప్రజలతో కలిసి పోరాటాన్ని మొదలుపెట్టారని కొడాలి వివరించారు. తమ ఉద్యమానికి ప్రజల నుంచి చక్కటి స్పందన వచ్చిందని కొడాలి నాని ప్రకటించారు. ప్రజల విజ్ఞప్తులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాభిష్టానికి అనుకూలంగా వ్యవహరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉద్యమంలో తమ సేకరించిన వినతి పత్రాలను వైసీపీ అధినేత జగన్ నాయకత్వంలో గవర్నర్‌కు అందజేయనున్నట్లు మాజీ మంత్రి కొడాలి నాని పేర్కొన్నారు. కొడాలి నాని ప్రభుత్వం మారగానే తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారని అనుకున్నారు. కానీ ఆయన గుడివాడకు రాకుండా ఉండటంతో పాటు గుండెనొప్పితో ఆస్పత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకున్నారు. ముంబైలో ఓపెన్ హార్ట్ సర్జరీ జరిగింది. దీంతో ఆయన కోలుకోవడానికి సమయం పట్టింది. రెడ్ బుక్ లో మొదటి పేరు కొడాలి నానితే ఉంటుందని టీడీపీ వర్గాలు చెబుతూ ఉంటాయి. ఆయన వైసీపీ అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల పాటు విపరీతమైన భాషను ఉపయోగించేవారు. ఇప్పుడు ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉండటంతో..టీడీపీ క్యాడర్ కూడా రెడ్ బుక్ మళ్లీ రెడీ అవుతుందని నమ్ముతున్నారు .

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పూర్వ విద్యార్థి ప్రింటర్ బహుకరణ..




ఏన్కూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాడు చదువుకున్న కళాశాల స్థితిగతులు ఏవిధంగా ఉంది, అని చూడటానికి వచ్చిన విద్యార్థికి కళాశాలలో ప్రింటర్ లేక ఇబ్బందుల కు గురవుతున్నామని ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్న పూర్వ విద్యార్థి గంగవరపు రమేష్ ఆన్లైన్లో ప్రింటర్ ఆర్డర్ చేసి పదివేల రూపాయలు విలువగల ప్రింటర్‌ను ఆన్లైన్ ద్వారా అందజేశాడు. దీంతో కళాశా లకువచ్చిన ప్రింటర్‌ను జూనియర్ అసిస్టెంట్ యం.లావణ్య ప్రింటర్ను అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపల్ ఎం.సింహాచలం కోరిక మేరకు పూర్వ విద్యార్థి రమేష్ తక్షణమే ప్రింటర్ ఆన్లైన్ ద్వారా ఇప్పించడంతో కళాశాల సిబ్బంది,ఆధ్యాపక, ఆధ్యాపకేతర బృందం, పూర్వ విద్యార్థి రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గత 30 ఏళ్ల క్రితం చదువుకున్న కళాశాలను గుర్తుంచుకొని, తనకు చేతనైనంత రీతిలో స్పందించినందుకు పలువురు అభినందించారు.




# వివాదంలో దువ్వాడ శ్రీనివాస్ జంట




హైదరాబాద్: లుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట మరోసారి వార్తల్లోకి ఎక్కారు. మాధురి పుట్టినరోజు సందర్భంగా గురువారం రాత్రి మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన పార్టీపై పోలీసులు దాడి చేశారని సమాచారం. అనుమతి లేకుండా మద్యం, హుక్కా పరికరాలతో పార్టీ చేసుకుంటున్నారనే సమాచారంతో ఈ ఆకస్మిక తనిఖీ జరిగిందని తెలుస్తోంది. ఈ ఘటనతో వీరిద్దరూ పోలీసుల అదుపులోకి వెళ్లినట్లు సమాచారం.తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట గురించి తెలియని వారుండరు. ఇక తాజాగా దివ్వెల మాధురి బిగ్‌బాస్ షోలో పాల్గొని,తన పాపులారి టీని మరింత పెంచు కుంది. ఈ లవ్‌బర్డ్స్ గురించి నిత్యం ఏదో వార్త వస్తూనే ఉంటుంది. ఈక్రమంలో తాజాగా దువ్వాడ శ్రీనివాస్ , మాధురిలు వివాదంలో చిక్కుకున్నారు. ఈ జంటను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మాధురి బర్త్‌డే సందర్భంగా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో పార్టీ నిర్వహించి... అనుమతి లేకుండా మద్యం తీసుకుంటున్నారనే సమాచారంతో.. ఎస్ఓటీ పోలీసులు దాడి చేసి, వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.డిసెంబర్ 12న దివ్వెల మాధురి పుట్టిన రోజు సందర్భం గా మొయినాబాద్‌లోని ది పెండెంట్ ఫామ్‌హౌస్‌లో దువ్వాడ శ్రీనివాస్ గురువారం రాత్రి పార్టీ నిర్వహించారని తెలుస్తోంది. అయితే ఈ పార్టీకి ఎలాంటి అనుమతి లేదని సమాచారం. అలానే పార్టీలో మద్యం తో పాటు మత్తు పదార్థాలు కూడా ఉన్నాయని వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ పార్టీ గురించి స్థానిక పోలీసులకు, ఎస్ఓటీ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై సంయుక్తంగా దాడి చేసి బర్త్‌డే పార్టీని భగ్నం చేశారు. ఎలాంటి అనుమతి లేని 10 విదేశీ మద్యం బాటిళ్లు, ఏడు హుక్కా పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులు దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురిలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దువ్వాడ శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో సభ్యుడిగా (ఎమ్మెల్సీగా) పనిచేస్తున్నారు. 2024లో ఆయన తన కుటుంబాన్ని విడిచిపెట్టి దివ్వెల మాధురితోకలిసి ఉంటున్నారు. టెక్కలిలోని దువ్వాడ నివాసం ముందు ఆయన భార్యాపిల్లలు ధర్నా చేయడంతో ఈ జంట వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక అప్పటి నుంచి వీరిద్దరూ ఓపెన్‌గా తమ బంధం గురించి మాట్లాడుతున్నారు. బయట ఫంక్షన్లు, కార్యక్రమాలకు జంటగా కలిసే వెళ్తున్నారు.ఇదిలా ఉంటే.. బిగ్‌బాస్ 9 తెలుగుకి దివ్వెల మాధురి వైల్డ్‌కార్డ్ ఎంట్రీగా వెళ్లింది. ముచ్చటగా మూడు వారాల పాటు హౌస్‌లో ఉంది దివ్వెల మాధురి. మొదటి వారం ఆమెని ఎవరూ నామినేట్ చేయలేదు.

# గ్రేటర్ హైదరాబాద్ ఆఫీసులోనే నీళ్లు ల్లేవ్..?

హైదారబాద్: హైదరాబాద్‌ను విశ్వనగరంగా మారుస్తాం, ఇంటింటికీ 24 గంటల మంచినీరు ఇస్తాం అని ప్రగల్భాలు పలికే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలకు.. సొంత ఆఫీసులో నీటి కష్టాలు తీర్చడం చేతకావడం లేదు. నగర ప్రజల దాహార్తిని తీర్చాల్సిన బల్దియా ప్రధాన కార్యాల యంలోనే గత రెండు రోజులుగా తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది.ట్యాంక్ బండ్ పక్కన ఠీవిగా కనిపించే ఈ పరిపాలనా భవనంలో బుధవారం మధ్యాహ్నం మొదలైన నీటి సమస్య గురువారం రాత్రి వరకు పరిష్కారం కాకపోవడంతో అధికారులు, సిబ్బంది, సందర్శకులు అల్లాడిపోయారు.జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీసులో గ్రౌండ్ ఫ్లోర్ నుంచి ఏడవ అంతస్తు వరకు నీటి సరఫరా వ్యవస్థ కుప్పకూలింది. మోటార్లు మొరాయించాయో, పైపులైన్లు పగిలాయో తెలియదు కానీ కార్యాలయంలోని ఏ ఒక్క నల్లాలోనూ చుక్క నీరు రాలేదు. మేయర్ విజయలక్ష్మి, కమిషనర్, అదనపు కమిషనర్లు, విభాగాధిపతులు కొలువుదీరే భవనంలోనే 24 గంటలకు పైగా నీటి సరఫరా నిలి చిపో వడం బల్దియా పనితీరుకు అద్దం పడుతోంది. నీటి సరఫరా లేకపోవడంతో భవనంలోని వాష్‌రూమ్‌లు, టాయిలెట్లు అధ్వానంగా తయారయ్యాయి. నీళ్లు లేక ఫ్లష్‌లు పని చేయక, దుర్వాసన వెదజల్లుతుండటంతో కారిడార్లలో నడవడమే కష్టంగా మారింది. ముఖ్యంగా వందలాదిగా ఉన్న మహిళా ఉద్యోగులు వాష్‌రూమ్‌లకు వెళ్లలేక, బయటకు చెప్పుకోలేక నరకం అనుభవించారు. అత్యవసర పరిస్థితుల్లో పక్కనే ఉన్న వేరే భవనాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.నగర నలుమూలల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం, జనన మరణ ధృవీకరణ పత్రాల కోసం, టౌన్ ప్లానింగ్ పనుల కోసం హెడ్ ఆఫీసుకు వచ్చే సామాన్య జనం పరిస్థితి మరీ దారుణంగా ఉంది. దాహం వేస్తే మంచి నీళ్లు దొరక్క, టాయిలెట్లకు వెళ్లే దారిలేక వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఊరం దరికీ నీళ్లు పోస్తున్నామంటారు.. ఇక్కడేమో గొంతు తడుపుకోవడానికి కూడా దిక్కులేదు అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.సాధారణంగా నగరంలో ఎక్కడ నీటి సమస్య వచ్చినా వాటర్ ట్యాంకర్లు పంపించే జీహెచ్ఎంసీ.. తన సొంత ఆఫీసులో నీళ్లు లేకపోతే ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయడంలో ఘోరంగా విఫలమైంది. బిల్డింగ్ మెయి ంటెనెన్స్ విభాగం అధికారులు నిమ్మకు నీరెత్తిన ట్లు వ్యవహరిస్తున్నారని ఉద్యోగులు మండిపడుతున్నారు. సమస్య మొదలై 30 గంటలు దాటుతున్నా కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని నింపే ప్రయత్నం చేయలేదని ఆరోపిస్తున్నారు. నీటి కొరత కారణంగా ఉద్యోగులు పడ్డ పాట్లు అన్నీ ఇన్నీ కావు. బుధవారం, గురువారం మధ్యాహ్న సమయాల్లో లంచ్ చేద్దామంటే కనీసం చేతులు కడుక్కోవడానికి, ప్లేట్లు శుభ్రం చేసుకోవడానికి కూడా నీళ్లు లేని దుస్థితి నెలకొంది. చాలామంది సిబ్బంది తెచ్చుకున్న లంచ్ బాక్సు లను అలాగే వెనక్కి తీసుకెళ్లారు. మరికొందరు ఆకలికి తట్టుకోలేక క్యాంటీన్లలో కొనుక్కున్న వాటర్ బాటిళ్ల నీటితో చేతు లు కడుక్కుని భోజనం కానిచ్చారు.

# సంక్షోభంలో ఉపాధ్యాయ వృత్తి..?



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు క్షీణిస్తున్నాయని నేషనల్ అచీవ్‌మెంట్, పాఠశాలల పనితీరు గ్రేడింగ్ ఇండెక్స్ (పీజీఐ), ఎస్‌సీఈఆర్‌టీ సర్వేలు తెలుపుతున్నాయి. పీజీఐ ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 36 ఉండగా, వాటిలో మన రాష్ట్రం 21వ స్థానంలో నిలిచింది. అభ్యసనా ప్రమాణాల్లో 35వ స్థానంలో ఉన్నది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే ప్రకారం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సామర్థ్యం 50 శాతం కంటే తక్కువ ఉన్నది. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల విద్యాసామర్థ్యాలూ కొంచెం అటు ఇటుగా ఉన్నాయని సర్వేల నివేదికలు చెప్తున్నాయి.

విద్యార్థులకు సరైన సామర్థ్యాలు లేకపోవడానికి గల కారణాలు ఏమిటనే అభిప్రాయంతో ఇటీవల పాఠశాల విద్యాశాఖ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, యూనిసెఫ్ అధ్యయనం చేశాయి. ఉపాధ్యాయులకు బోధనేతర పనులను అప్పగిస్తుండటంతో కీలకమైన బోధన సమయాన్ని కోల్పోతున్నారు. దానివల్ల విద్యార్థులకు నష్టం జరుగుతున్నది. పాఠాలు బోధించాల్సిన సమయంలో ఉపాధ్యాయులకు ఫోన్లు వస్తుంటాయి. మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు.. ఇలా ఏదో ఒక డేటా అడుగుతారు. దానివల్ల ఉపాధ్యాయులు బోధన పట్ల ఏకాగ్రతను కోల్పోతున్నారు. అందుకు ప్రభుత్వమే కారణం. ఉపాధ్యాయులు తరగతి గదికే పరిమితమయ్యే పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగానిదే. పాఠశాల పనిదినాల్లో తరగతి గదిలో బోధించే పనిలో ఉపాధ్యాయుడు, వారి బోధనను పర్యవేక్షించే విధుల్లో పర్యవేక్షణాధికారి ఉండాలి. కానీ, అలా జరగకపోవడంతో విద్యాపాలన చిన్నాభిన్నమైంది.

'ఉపాధ్యాయులు ఉద్యోగాలు వదిలి వెళ్లిపోతున్నారు- కొందరు మౌనంగా, మరికొందరు ఉద్యోగంలో ఉన్నప్పటికీ మానసికంగా వైదొలుగుతున్నారు. యువతరం అసలు ఉపాధ్యాయులుగా రావాలనే కోరుకోవడం లేదు'- అని విద్యావేత్త, జాతీయ విద్యాపరిశోధన శిక్షణా సంస్థ (ఎన్‌సీఈఆర్‌టీ) పూర్వ సంచాలకులు ఎన్.కృష్ణకుమార్ అన్నారు. ఇట్లా ఎందుకు జరుగుతున్నది సిలబస్ పూర్తి చేయాలనే తీవ్ర ఒత్తిడి ఉపాధ్యాయులపై ఉన్నది.

తల్లిదండ్రుల అవాస్తవ అంచనాలు ఒత్తిడిని పెంచుతున్నాయి. సబ్జెక్టులు, పనిభారం పెరిగిపోయాయి. గురుశిష్యుల మధ్య బంధం ఒకప్పుడు విద్యకు గుండెకాయ లాంటిది. కానీ, ఇప్పుడు డేటా, గడువుల కింద అది సమాధి అయిపోయింది. బోధన కంటే డేటా సేకరించి పంపడమే కీలకమైపోయింది. విద్యార్థులు ఇప్పుడు ఉపాధ్యాయులను సేవలందించేవారిగా మాత్రమే చూస్తున్నారు. వారిపై గౌరవమూ తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఒక నిశ్శబ్ద విప్లవం జరుగుతున్నది. అది ఉపాధ్యాయుల మనసుల్లో నెలకొన్న అలసట, నిస్సహాయత, నిరాశలతో కూడినది.

ఉపాధ్యాయులు బోధనకు దూరంగా వలసపోవడాన్ని రెండు దశాబ్దాల కిందటే యునెస్కో గుర్తించింది. అందుకే ఉపాధ్యాయులు ఎటు పోతున్నారంటూ తన అధికార పత్రిక ప్రాస్పెక్ట్స్‌లో విద్యపై జరిగే త్రైమాసిక సమీక్షలో ప్రశ్నించింది.

పాఠశాల తరగతి గది పరిస్థితులకు సంబంధించిన అంశాలను, విద్యార్థి ప్రవర్తనను ప్రభావితం చేసే గృహ వాతావరణం వంటివి ఇందుకు కొన్ని కారణాలైనప్పటికీ, మన దేశంలో ఈ దిశగా అధ్యయనమే జరగలేదు. ఆ క్రమంలోనే యునెస్కో, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, పాఠశాల విద్యాశాఖ మన రాష్ట్రంలో జరిపిన అధ్యయన నివేదికను బయటపెట్టింది.

'తరగతి గదిలో దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది' అన్న విద్యావేత్త కొఠారి ఉపాధ్యాయుల వేతనాలు, పని పరిస్థితులు, పదోన్నతులపై కూడా తన అభిప్రాయాలను సిఫారసుల రూపంలో చెప్పారు. దేశంలోని మిగతా వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తికి అధిక వేతనాలుండాలని, మెరుగైన పదోన్నతి విధానాలుండాలని ఆయన సిఫారసు చేశారు. కానీ, ఆరు దశాబ్దాలైనా

ఆ దిశగా విద్యావ్యవస్థ రూపుదిద్దుకోలేదు. ఉపాధ్యాయుల వేతన వ్యవస్థ మెరుగుపడలేదు సరికదా.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అవర్ లీ బేస్డ్ పద్ధతిలో అతి తక్కువ జీతాలకు ఉపాధ్యాయుల నియామకాలు జరుగుతున్నాయి. ఇన్ని అవలక్షణాలతో ఉన్న ఉపాధ్యాయ వృత్తిని యువకులు ఎందుకు ఆదరించాలి

ప్రస్తుత డీఈవోలలో బోధనేతర సిబ్బందే ఎక్కువగా ఉన్నారు. పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతను ఉపాధ్యాయులకే అప్పగించాలని, విద్యార్థులతో నేరుగా సంబంధం ఉండే మండల విద్యాధికారి, డిప్యూటీ విద్యాధికారి పోస్టులనూ ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని 1992లో సుందరేశన్ ఏకసభ్య కమిటీ సిఫారసు చేసింది. ఈ సిఫారసులను గమనంలోకి తీసుకోవాలి. డీఈవో, జాయింట్ డైరెక్టర్ లాంటి పోస్టుల్లోనూ ఉపాధ్యాయులకు భాగస్వామ్యం లభిస్తే వారు తమకున్న బోధనానుభవం, విద్యాతత్వశాస్త్ర, విద్యామనస్తత్వశాస్త్ర అవగాహనతో పాలనా చర్యలు తీసుకోగలుగుతారు.

విద్యా విధానంలో పరివర్తన తీసుకురావడం అర్హులైన ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుంది. అయితే వారికి సమాజం నుంచి తగిన గౌరవం, సంతృప్తికరమైన వేతనం అందితేనే వారిలో ప్రేరణ సజీవంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాసంస్థలను

అన్నిరకాల వసతులతో అభివృద్ధి చేసి, పటిష్ఠ పర్యవేక్షణతో, జవాబుదారీతనంతో కూడిన ఉన్నత ప్రమాణాల విద్యను అందిస్తామని తల్లిదండ్రులకు ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాలి. అప్పుడే అందరికీ విద్యాప్రమాణాలతో కూడిన విద్య అందుతుంది.




## నో హెల్మెట్, నో పెట్రోల్

తిరుపతి, : తిరుపతిలో హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు నుండి పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయరు. రోడ్డు ప్రమాద సంబంధిత మరణాలను తగ్గించడానికి జిల్లా పోలీసులు 'నో హెల్మెట్‌నో పెట్రోల్' నియమాన్ని కఠినంగా అమలు చేయనున్నారు.జాతీయ రోడ్డు ప్రమాదాల డేటా ప్రకారం దాదాపు 45 శాతం ప్రమాద మరణాలు ద్విచక్ర వాహనదారుల వల్లే సంభవిస్తున్నాయని ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు.



సూర్యసేన


శుక్రవారం, మే 15, 2026

## అరుంధతి రీమేక్.. అనుష్క పాత్రని 24 ఏళ్ల బ్యూటీ పోషించనుందా?



తెలుగు సినీ చరిత్రలో సూపర్ నేచురల్ థ్రిల్లర్‌లకు కొత్త దారి చూపిన సినిమా 'అరుంధతి' పునర్జన్మ కథగా తెరకెక్కిన ఈ చిత్రం మంత్రం, మాయ, సెంటిమెంట్, థ్రిల్ అన్నీ కలగలిపి ప్రేక్షకులను ముగ్ధులను చేసింది. దర్శకుడు కోడి రామకృష్ణ విజన్‌తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. తన ఊరిని, ప్రజలను రక్షించేందుకు ప్రాణత్యాగం చేసిన రాణి పునర్జన్మగా తిరిగి వచ్చే ఈ కథలో అనుష్క అద్భుత నటనతో ప్రేక్షక హృదయాల ను గెలుచుకుంది. హర్రర్, థ్రిల్లర్, ఎమోషనల్ డ్రామా అన్నీ సమతూకంగా మేళవించిన ఈ చిత్రం ఇప్పటికీ తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది. 'అరుంధతి'తోనే అనుష్క రొమాంటిక్ హీరోయిన్ నుంచి స్టార్ హీరోయిన్‌గా మారింది. ఆ కాలంలో వీఎఫ్ఎక్స్ సన్నివేశాలు ఎంతో చర్చనీయాంశమయ్యాయి. ఉత్తమ నటిగా నంది అవార్డు,ఫిల్మ్‌ఫేర్ అవార్డులు ఆమెకు అందాయి. సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు భారీ కమర్షియల్ విజయాన్ని కూడా అందుకుంది. ఇప్పుడు ఈ మైథాలజికల్ థ్రిల్లర్‌ను హిందీలో రీమేక్ చేయడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ నిర్మించనున్నారని, రీమేక్ సినిమాలకి కేరాఫ్ అయిన మోహన్ రాజా ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారని సమాచారం. అనుష్క పోషించిన లెజెండరీ పాత్రలో ఇప్పుడు యంగ్ సెన్సేషన్ శ్రీలీల నటించనుందని టాక్. అయితే, ఈ వార్తపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ఇప్పటికే ఈ సినిమా 2014లో బెంగాలీలో రీమేక్ అయి విజయం సాధించింది. ఇప్పుడు హిందీ ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఈ రీమేక్ రూపొందిస్తారని సమాచారం. అనుష్కలా శ్రీలీల కూడా తన నటనతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుందా? అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## అభిమానుల్లో భారీ హైప్..!




పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా .. సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ డ్రామా 'స్పిరిట్' పై దేశవ్యాప్తంగా అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. 'అర్జున్ రెడ్డి', 'కబీర్ సింగ్', 'యానిమల్' లాంటి సెన్సేషనల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగా, ఇప్పుడు ప్రభాస్‌తో మాస్ ఎమోషనల్ పోలీస్ డ్రామా చేయబోతుండటంతో అభిమానుల్లో భారీ హైప్ నెలకొంది. భద్రకాళి పిక్చర్స్, టి-సిరీస్ సంయుక్తంగా ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పనులు దాదాపు పూర్తి కాగా, షూటింగ్ త్వరలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ సినిమాను 2026లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ గురువారం రాత్రి 11 గంటలకు 'ది సౌండ్ స్టోరీ ఆఫ్ ది ఫిల్మ్ స్పిరిట్' అనే 1 నిమిషం 31 సెకండ్ల గ్లింప్స్‌నువిడుదల చేశారు. ఈ వీడియోను తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ,మలయాళ భాషల్లో రిలీజ్ చేశారు. సౌండ్ థీమ్‌ను ప్రత్యేకంగా డిజైన్ చేసిన సందీప్ వంగా మార్క్ స్టైల్ గ్లింప్స్‌లో బలంగా కనిపించింది. ఐపీఎస్ ఆఫీసర్‌గా ఉన్న ప్రభాస్‌అరెస్ట్ అయ్యే సన్నివేశాలను కేవలం ఆడియో రూపంలో చూపించడం ఆసక్తికరంగా మారింది. ఇందులో ప్రకాశ్ రాజ్ వాయిస్‌తో.."వీడి గురించి విన్నాను యూనిఫాం ఉన్నా లేకపోయినా బిహేవియర్‌లో తేడా ఉండదు.. చూద్దాం ఈ ఖైదీ యూనిఫాంలో ఎలా ఉంటాడో!" అనేది వంగా రైటింగ్ శైలిని గుర్తు చేసింది. ఇక చివర్లో ప్రభాస్ చెప్పిన.. "మిస్టర్ సూపరింటెండెంట్.. నాకు చిన్నప్పటి నుంచి ఒక బ్యాడ్ హ్యాబిట్ ఉంది" అనే డైలాగ్ గ్లింప్స్ మొత్తానికే హైలైట్‌గా నిలి చింది. ఆ ఒక్క లైన్‌తోనే ఆయన పాత్ర ఇంటెన్స్‌గా, రఫ్‌గా ఉండబో తుందనేది స్పష్టమవుతోంది. సినిమా సౌండ్ డిజైన్‌పై మాట్లాడిన సందీప్ వంగా, "సాధారణంగా సినిమాకు బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌ను చివర్లో జత చేస్తారు. కానీ 'స్పిరిట్'లో మేము ముందే 70 శాతం సౌండ్‌ట్రాక్‌ను సిద్ధం చేశాం. ఆ సౌండ్ ఆధారంగా షాట్లుప్లాన్ చేస్తున్నాం," అని చెప్పారు. ఇది భారతీయ సినీ చరిత్రలో అరుదైన ప్రయోగమని ఇండస్ట్రీ వర్గాలు పేర్కొంటున్నా యి. ఈ సినిమాలో ప్రభాస్‌తో పాటు వివేక్ ఒబెరాయ్, త్రిప్తి దిమ్రీ, ప్రకాశ్ రాజ్, కాంచన వంటి ప్రముఖనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ సెట్‌లు, టాప్‌టెక్నికల్ టీమ్, అత్యాధునిక యాక్షన్ సీక్వెన్సెస్‌తో సినిమా నిర్మాణం జరుగనుంది. ప్రస్తుతం ప్రభాస్ 'ది రాజా సాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్నారు. వీటితోపాటు త్వరలోనే 'స్పిరిట్' షూటింగ్‌లో పాల్గొననున్నారు. సందీప్ వంగా ఈ ప్రాజెక్ట్‌ను సింగిల్ షెడ్యూల్‌లో పూర్తి చేయాలని భావిస్తున్నాడు. ఇక తర్వాత ప్రభాస్ లైనప్‌లో 'కల్కి 2898 AD 2', 'సలార్ 2' వంటి పెద్ద ప్రాజెక్ట్‌లు ఉన్నాయి.

## ఎన్టీఆర్ డ్రాగన్‌లో రుక్మిణీ..



ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కన్నడ భామల హవా స్పష్టంగా కనిపిస్తోంది. రష్మిక మందానా బ్లాక్‌బస్టర్లతో దూసుకుపోతుంటే, నభా నటేష్, శ్రద్ధా శ్రీనాథ్ లాంటి యాక్ట్రెస్‌లు కాస్త వెనకబడ్డారు. ఇక ఆషిక రంగనాథ్‌కు తెలుగులో అవకాశాలు వచ్చిన హిట్ దక్కించుకోలేకపోయింది. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ 'విశ్వంభర' మీదే ఉన్నాయి. ఇక ఈ పోటీలో మరో కన్నడ బ్యూటీ రుక్మిణీ వసంత్ చేరింది. 2019లో 'బీర్బల్' సినిమాతో కన్నడలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రుక్మిణీకి నిజమైన గుర్తింపు మాత్రం 2023లో వచ్చిన క్లాసిక్ లవ్‌స్టోరి 'సప్త సాగరాలు దాటి' తో వచ్చింది. ఇందులో ఆమె నటన, ఎమోషనల్ స్క్రీన్ ప్రెజెన్స్, క్యూట్ లుక్స్‌తో ప్రేక్షకుల్ని బాగా ఆకట్టుకుంది. ఈ చిత్రం ఆమె కెరీర్‌ను పూర్తిగా మలిచేసింది. ఈ సినిమా నాకు రెండో జీవితాన్ని ఇచ్చింది. ఒక దశలో నటిగా నేను సెట్ అవుతానా లేదా అనే డైలమాలో ఉన్నాను. కానీ 'సప్త సాగరాలు దాటి' వల్ల నా జీవితం మారిపోయింది," అని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో చెప్పింది.రుక్మిణీ వసంత్ తెలుగులో నిఖిల్ సరసన నటించిన 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో' సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమైంది. కానీ ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయింది. అయినప్పటికీ, రుక్మిణీకి అవకాశాలు మాత్రం తగ్గలేదు.ఈ బ్యూటీ ఇప్పుడు ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ మూవీ 'డ్రాగన్' లో హీరోయిన్‌గా నటిస్తోంది. కొద్ది రోజులుగా ఈ విషయంకి సంబంధించి ప్రచారాలు జరుగుతుండగా, తాజాగా ఈ విషయాన్ని మదరాసి చిత్ర నిర్మాత ఎన్వీ ప్రసాద్ కన్‌ఫాం చేశారు. సెప్టెంబర్ 5న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఎన్వీ ప్రసాద్ ఈ విషయాన్ని తెలియజేశారు. ఈ చిత్రానికి ఆమె రూ. 1.5 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటోందన్న టాక్ ఫిలింనగర్‌లో గట్టిగా వినిపిస్తోంది. ఆమె యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉండడం, ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతుండడంతో, ఆమె అడిగినంత రెమ్యునరేషన్‌కు మేకర్స్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాగా, తమిళ స్టార్ శివకార్తికేయన్ సరసన 'మదరాసి' అనే చిత్రంలో నటించిన రుక్మిణీ, కాంతార 2 చిత్రంలో కూడా నటిస్తుంది. అలానే టాక్సిక్‌లోను ఈ ముద్దుగుమ్మ కథానాయికగా నటిస్తుంది.

## ఐశ్వర్య రాయ్ తొలి సంపాదన ఎంతో తెలుసా?



భారతీయ చలనచిత్ర రంగాన్ని ఓ ఊపు ఊపిన హీరోయిన్లలో ఐశ్వర్య రాయ్ ఒకరు. ఎన్నో ఏళ్ల పాటు ఆమె బాలీవుడ్ లో అగ్ర తారగా కొనసాగారు. ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. తన జీవితంలో ఎంతో ఎత్తుకు ఎదిగిన ఐశ్వర్య ప్రయాణం మాత్రం చాలా సాధారణంగా మొదలయింది. ఓ ఇంటర్వ్యూలో నిర్మాత శైలేంద్ర సింగ్ మాట్లాడుతూ ఐశ్వర్య కెరీర్ తొలి రోజుల గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అప్పటికి ఐశ్వర్య వయసు 18 లేదా 19 ఉంటుందని... తన తల్లిదండ్రులతో కలిసి మెరైన్ డ్రైవ్ లో తమను కలవడానికి రాత్రి 8.30 గంటల సమయంలో వచ్చిందని ఆయన తెలిపారు. తమ మొదటి మూడు ప్రకటనలను ఆమె కేవలం రూ. 5 వేల రూపాయలకే చేసిందని చెప్పారు.ఐశ్వర్య తొలి యాడ్ ను ముకేశ్ మిల్స్ లో చిత్రీకరించారని, కలబంద హెయిర్ ఆయిల్ కు ఐశ్వర్య మరో యాడ్ చేసిందని, అర్జున్ రాంపాల్ తో కలిసి మరో యాడ్ లో నటించిందని శైలేంద్ర సింగ్ తెలిపారు. ఐశ్వర్య ఎంతో వినయంగా ఉండేదని... అదే ఆమె కెరీర్ కు అద్భుతమైన పునాది వేసిందని చెప్పారు. 1994లో మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకున్న ఐశ్వర్య... అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చుకుంది. ఆ తర్వాత బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన ఆమె... వెనుదిరిగి చూసుకోలేదు. అందంతో పాటు, మంచి నటనతో తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగారు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించిన ఐశ్వర్య... ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు.

## హాలీవుడ్‌లో కూడా వివక్ష!



అగ్ర కథానాయిక దీపికా పదుకొణె హాలీవుడ్ ఇండస్ట్రీపై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. భారతీయ నటీనటుల పట్ల అక్కడి వారు వివక్ష చూపిస్తుంటారని, అది అందరికీ తెలిసిన విషయమే అని పేర్కొంది. భారతీయ సినిమాలో తిరుగులేని గుర్తింపును దక్కించుకున్న ఈ మంగళూరు సోయగం హాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది. 'త్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ గ్జాండర్ కేజ్' వంటి చిత్రాలతో పాటు పలు అంతర్జాతీయ ఉత్పత్తులకు ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ గ్లోబల్ ఐకాన్‌గా పేరు తెచ్చుకుంది. ఓ ఇంటర్నేషనల్ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన తాజా ఇంటర్వ్యూలో దీపికా పదుకొణె హాలీవుడ్ ఇండస్ట్రీ గురించి మాట్లాడింది. 'అందరూ అనుకుంటున్నట్లుగా హాలీవుడ్‌లో ప్రతిదీ నిజాయితీగా, సక్రమంగా ఏమీ ఉండదు. భారతీయ నటీనటులు అక్కడ వివక్షను ఎదుర్కొం టారు. ముఖ్యంగా శరీర రంగు ఆధారంగా వివక్ష చూపిస్తుంటారు. ఉద్దేశ్యపూర్వకంగా అలాంటివి జరుగుతుంటాయి. స్కిన్ కలర్‌తో పాటు మన ఇంగ్లీష్ యాసపై కూడా అక్కడ చిన్నచూపు ఉంటుంది. అందుకే హాలీవుడ్‌లో అవకాశాలు దక్కించుకొని సక్సెస్ కావడం అంత సులభం కాదు. అయితే ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే ఓ భారతీయురాలిగా నా గొంతును బలంగా వినిపించే ప్రయత్నం చేస్తుంటా. నా మూలాలను గౌరవించే వారితోనే పనిచేస్తానని నిక్కచ్చిగా చెబుతాను' అని దీపికా పదుకొణె పేర్కొంది. 'స్పిరిట్' 'కల్కి' వంటి పాన్ ఇండియా తెలుగు చిత్రాల నుంచి దీపికా పదుకొణె తొలగింపు వ్యవహారం జాతీయ స్థాయిలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీపికా పదుకొణె ప్రస్తుతం బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాలపై దృష్టి పెడుతున్నది.

## సినిమాల్లోకి రోజా.. రీఎంట్రీ - ఏకంగా పదేళ్ల తర్వాత...



ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా తెలుగు, తమిళ్ చిత్ర పరిశ్రమలను ఓ ఊపుఊపిన రోజా ఇప్పుడు మళ్లీ సినిమాల్లోకి రీ-ఎంట్రీ ఇవ్వబో తోంది. దాదాపు 125కు పైగా సినిమాలు చేసిన రోజా,రాజకీయా ల్లోకి అడుగుపెట్టిన తర్వాత సినీ కెరీర్‌కి గుడ్‌బై చెప్పింది. తరువాత 'జబర్దస్త్' టీవీ షో ద్వారా ప్రేక్షకులకి దగ్గరగా ఉన్న రోజా, మంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ షోను కూడా వదిలేసింది. దీంతో ఆమె ఇక మళ్లీ సినిమాలు చేయరని అందరూ భావించారు. కానీ, తాజాగా ఆఅంచనాలు తారుమారయ్యాయి. ఏపీ ప్రభుత్వం మారిన నేపథ్యంలో రోజా మళ్లీ సినిమాలు, టీవీ రంగంలో బిజీగా మారుతో ంది. ఇప్పటికే పలుటీవీ షోలలో జడ్జిగా, గెస్ట్‌గా హాజరవుతూ రీ-ఎంట్రీఇచ్చినరోజా ఇప్పుడు సినిమా రంగంలోకికూడా తిరిగి అడుగు పెట్టబోతోంది. తాజాగా తమిళ సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ స ంస్థ సత్యజ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై డీ.డి. బాలచంద్రన్ దర్శకత్వం లో లెనిన్ పాండ్యన్ సినిమా రూపొందుతోంది. ఈచిత్రంలో రోజా కీలక పాత్రలో నటిస్తోంది. రోజా రీ-ఎంట్రీ సందర్భంగా నటి ఖు ష్బూ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు.ఆ వీడియోలో రోజా 90లలో చేసిన హిట్ సినిమాల క్లిప్స్‌తో పాటు, కొత్త సినిమాకు స ంబంధించిన సన్నివేశాలను చూపించారు.

"90క్వీన్ రోజాతిరిగి వస్తోంది!" అనే ట్యాగ్‌లైన్‌తో విడుదలైన ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో రోజా డీ-గ్లామరస్ లుక్‌లో,వయసైపోయిన, బాధతో ఉన్న పెద్దావిడ పాత్రలోకనిపించింది. ఈలుక్ చూసిన అభిమానులు రోజా మరోసా రి నటనతో ఆకట్టుకోబోతోందని కామెంట్లు చేస్తున్నారు.

E-PAPER

visit us @ http://e-paper.sooryasena.com



www.sooryasena.com

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com